# లోక్‌సత్తా టైమ్స్

₹ 10/-

సంపుటి 2 సంచిక - 13 పక్షపత్రిక జూలై 1-15, 2011

## పదిశాతం సీట్లు వస్తే... రాష్ట్ర చరిత్ర మారేది




## పరిణతి లేని చర్చలు.... ప్రతిష్టంభనలో లోక్‌పాల్



# కూకట్‌పల్లి నియోజకవర్గంలో

# డా॥ జయప్రకాష్ నారాయణ్ పర్యటనలు


పాఠశాలల సందర్శనలో...


పాఠశాల భవనాలకు శంకుస్థాపన


పిల్లలతోనే పాఠశాల ప్రారంభోత్సవం


పిల్లలకు పాఠాలు బోధిస్తూ...


నియోజకవర్గ ప్రజలతో...


మధ్యాహ్న భోజనానికి సూచనలిస్తూ...


స్థానిక ఎన్నికలపై తెలంగాణ ప్రాంతీయ సమావేశం

జన రాజకీయం కోసం...

లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జూలై 1-15, 2011

సంపుటి - 2 సంచిక - 13

## లోపలి పేజీల్లో...

పదిశాతం సీట్లు వస్తే రాష్ట్ర చరిత్ర మారేది..5

ప్రతిష్టంభనలో లోక్‌పాల్ బిల్లు................ 7

ప్రమాణాలు పాటించని భూపందేరాలను రద్దు చేయాలి............10

తెలంగాణా రాష్ట్ర భావన-ఒక పరిశీలన.... 20

జయశంకర్ నివాళి ............................ 23

కిరణం బ్రాండ్ ఉపాధి.......................... 24

ప్రొటోకాల్.......................................26

వామన కవితలు.................................27

రైతుల దుస్థితికి ప్రభుత్వ విధానాలే కారణం.................................28

లోక్‌సత్తా ఉద్యమ వార్తలు..................... 31

# భూ పందేరాలపై సభా సంఘం హుళక్కేనా?

## సంపాదకీయం

గత ప్రభుత్వాల హయాంలో సెజ్‌ల పేరుతో, పోర్టుల పేరుతో, గనుల పేరుతో భూపందేరాలు జోరుగా సాగాయి. ఈ పందేరాల చుట్టూ రాజకీయనేతలు, ప్రభుత్వాధికారులు పాత్రధారులుగా సూత్రధారులుగా వున్నారు. తాడూబొంగరం లేని కంపెనీలు, బినామీ కంపెనీలు పుట్టగొడుగుల్లా చాలా పుట్టుకొచ్చాయి. పంట భూముల్ని కబ్జా చేశారు. పరిహారాలనీ దండుకున్నారు. ప్రభుత్వం పేరు చెప్పి ప్రయివేటు వ్యక్తులు దందా సాగించారు. చాలా వాటికి సాక్ష్యాధారాలున్నాయి. చట్టసభలో డా॥ జయప్రకాష్ నారాయణ్ వీటిని బైటపెట్టారు. భూ పందేరాల గుట్టు రట్టు చేశారు. ఒకపక్క ప్రతిపక్షాలు విమర్శలు మరోపక్క కాగ్ అక్షింతలతో ప్రభుత్వం ఇరుకున పడింది.

ప్రాథమిక సాక్ష్యాధారాలున్న వాటిపై విచారణ జరిపిస్తామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని, నిబంధనలు పాటించక పోతే వాటికి చేసిన భూ కేటాయింపులు రద్దుచేస్తామని, విచారణకు సభా సంఘాన్ని నియమిస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించారు.

శాసనసభ ముగిసిన తర్వాత దీనిపై కొంత కసరత్తు జరుగుతున్నట్లు, భూసేకరణ విధానాన్ని రూపొందిస్తున్నట్లు భూ కేటాయింపులకు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు కొన్ని వార్తలు వచ్చాయి. అక్కడితో ఆ కథ ముగిసింది.

సభా సంఘాన్ని వేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి మూడు నెలలు దాటింది. దాని జాడ కనిపించడం లేదు. కనీసం గాలివార్తలు కూడా వినిపించడం లేదు. శాసనసభలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన, పలికిన బాసలు ఉత్తర కుమార ప్రగల్భాలుగానే మిగిలిపోయేలా వున్నాయి. బహుశ ఇంత కంటే సభా గౌరవాన్ని తుంగలోకి తొక్కడం మరొకటి వుండదు.

పరిశ్రమలకు భూములు కావాలి. మౌలిక సదుపాయాల విస్తరణకు భూములు కావాలి. మన రాష్ట్రంలో 3 1/2 కోట్లు ఎకరాల భూమి వుంది. పారిశ్రామిక అవసరాలకు ఒక లక్ష రెండు లక్షల ఎకరాలకు మించిన అవసరం రాదు. ఇది మొత్తం భూమిలో 1/2 శాతం కూడా కాదు. దీనిని సమకూర్చుకోడానికి ఇంత దందా అవసరం లేదు. రైతులు ఇష్టపూర్వకంగా ఇచ్చే స్థితి తెచ్చుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. బలవంతంగా పంట భూములు తీసుకోవడం, సంతృప్తినివ్వని పరిహార పథకాలు అందులో లంచాలు ఇవన్నీ నిర్వాసితుల్ని తీవ్ర ఆగ్రహానికి గురి చేస్తున్నారు. అవసరాలకి మించి భూముల్ని సేకరించడం, రియల్ ఎస్టేట్లుగా మార్చడం, ప్రయివేటు వ్యక్తులు, రాజకీయ నేతలు, అధికార గణాలు సాగించుకునే దోపిడీకి ఇవిఅడ్డాలుగా మారడాన్ని ఎవరూ సహించడం లేదు. ఈ భూపందేరాల తంతుకి ఒక ముగింపు పలకాలి. లేకపోతే ఇటు రైతులు, నిరాశ్రయుల తిరుగుబాట్లూ తప్పవు. అటు పారిశ్రామికాభివృద్ధీ సాగదు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ భూపందేరాలపై సభా కమిటీని వేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. ■

## సంపాదకవర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
డి.టి.పి : జ్యోతి తాటి
ఫొటోలు : ఎన్. సంజీవ్ కుమార్




*Indianink* సౌజన్యంతో...

# కార్టూన్ కార్నర్

## సెల్ ఫోన్ యుగంలో...




## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
*ఇం.నం. 5–10–180/ఎ&ఎ1,*
*బ్యాండ్ లేన్స్, హిల్‌ఫోర్ట్ రోడ్,*
*హైదరాబాద్ – 500 004,*
*ఫోన్: 040–2323 1818*
accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: 040-2323 1818.*
*సెల్ : 80085 07934*

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# పది శాతం సీట్లు వస్తే.. రాష్ట్ర చరిత్ర మారేది!

- **లోక్‌పాల్‌తో పాటే లోకాయుక్త బలపడాలి**
- **వ్యక్తుల కోసం వ్యవస్థలను నాశనం చెయొద్దు**
- **తెలంగాణాపై ఏదైనా త్వరగా నిర్ణయించాలి**
- **ఎన్టీఆర్ పదవీచ్యుతి సంఘటనతో బాధ**

**ప్రశ్న : పార్టీ పెట్టాక ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారా?**

**జేపీ :** మొదట్లో చాలా ఉద్వేగంగా ఉండేది. మన దేశంలో రాజకీయ సంస్థ పెట్టి నడపడం అంత సులభం కాదు. కానీ తప్పదు. రాజకీయం తీరు మార్చి, దీనికో కొత్త అర్థాన్నివ్వాలి. మంచివారికి, నిజాయతీపరులకు అవకాశం ఇవ్వాలనుకున్న తర్వాత గత్యంతరం లేదనుకుని బాధతోనే ఆ నిర్ణయం తీసుకున్నా. మధ్యతరగతి వాళ్లు ఇంట్లో కూర్చుని రాజకీయాలను తిట్టుకోవడం మానాలి. ఓట్లు వేయడం, రాజకీయాల గురించి పట్టించుకోవడం, త్యాగాలకు సిద్ధపడటం.. ఇవన్నీ చేయాలి.

**ప్రశ్న : అసలు మీరు ఐఏఎస్ సర్వీసుకు ఎందుకు రాజీనామా చేయాలనుకున్నారు?**

**జేపీ :** ఎందుకు చేరానో అందుకే మానేశాను. ఉద్యోగం, జీతాల కోసం నేను చేరలేదు. ఎమర్జెన్సీ తర్వాత జనతాపార్టీతో చాలా జరుగుతుందనుకుంటే ఏమీజరగలేదు. దాంతో ఫ్రస్ట్రేషన్ వచ్చింది. అప్పుడే మెడిసిన్ పూర్తవుతోంది. అప్పట్లో మీరా అనే నా స్నేహితురాలు ఐఏఎస్ చేయొచ్చు కదా! అంది. అలా కాకతాళీయంగా చేశాను. ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండేవాడిని. చేరిన రెండేళ్లకి అందులోని లోపాలు అర్థమయ్యాయి. నిజామాబాద్‌లో నా మిత్రుడు అప్పారావు అని ఉండేవారు. మహారాష్ట్ర నుంచి ఆప్తమిత్రుడు రఘు మేం ముగ్గురం కలిసి నిజామాబాద్‌లో అప్పుడే అనుకున్నాం. చాలా మంది నన్ను వెళ్లద్దని చెప్పారే తప్ప పొమ్మన్నవాళ్లు ఎవరూ లేరు. ఏదో ప్రత్యేక సంఘటన వల్ల మాత్రం కాదు.

**ప్రశ్న : మీకు, మీ పార్టీకి నిజాయతీపరులన్న ముద్ర బాగా ఉంది. చిరంజీవికి విపరీతమైన కరిష్మా ఉంది. అయినా ఇద్దరినీ ఓటర్లు కాదనడానికి కారణం ఏంటి?**

**జేపీ :** మన ఎన్నికల వ్యవస్థే. ఇదే ఫ్రాన్సు/జర్మనీ అయితే ఇది సరిపోయేది. మనకేసిన ఓట్ల వల్ల సీట్లు వస్తాయనుకుంటే కచ్చితంగా ఓట్లు వేయడానికి చాలా మంది వచ్చేవారు. ఎన్టీఆర్ వచ్చినప్పుడు కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం లేదు కాబట్టి ఆయన గెలిచారు. నాది వైఫల్యంగా భావించట్లేదు. నేను చాలా ఆశావాదిని. కనీసం పదివేల మంది సమర్థులైనా సమాజంలో మార్పు కోసం ముందుకొస్తారని ఆశించా అదే జరగలేదు.

**ప్రశ్న: ఈ సమాజాన్ని అర్థం చేసుకోవడం సాధ్యమేనా?**

**జేపీ :** మన సమాజంలో అన్ని రంగులూ ఉంటాయి. కులతత్వం,




'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే'లో జేపీ

ఉదాత్తభావం... అన్నీ ఉంటాయి. కానీ సమయం వచ్చినప్పుడు కచ్చితంగా మారుతుంది. ఎవరికీ వాళ్ల తమ ముందు తరం చాలా బాగుందని, ఇప్పుడు కుళ్లిపోయిందని భావిస్తారు. ఇది పూర్తిగా అవాస్తవం. ప్రజలెప్పుడూ ఒకేలా ఉంటారు. కొందరు నిజాయతీపరులు, మరికొందరు దోపిడీదారులు ఉంటారు.

**ప్రశ్న : మీరు ఎదుర్కొన్న చేదు అనుభవం?**

1995లో ఎన్టీ రామారావు పదవి పోవడం నేను దగ్గర్నుంచి చూసిన ఘోరసంఘటన. ప్రజలిచ్చిన తీర్పుతో సంబంధం లేకుండా రాజకీయ బలాల ఆధారంగా చేయడం బాధ కలిగించింది.

**ప్రశ్న : లోక్‌పాల్ ముసాయిదాను మీరే రూపొందించారా?**

**జేపీ :** అత్యధిక భాగం నాదే. కానీ, దాంట్లో రాష్ట్రాల గురించిన ప్రస్తావన లేదు. వీళ్లంతా ఢిల్లీ స్థాయి గురించే మాట్లాడు తున్నారు. లోక్‌పాల్ లాగే లోకాయుక్తను కూడా రాష్ట్రస్థాయిలో బలోపేతం చేయకపోతే... కొండను తవ్వి ఎలుకను పట్టినట్టే. ప్రధానిని, సుప్రీంకోర్టును కూడా దీని పరిధిలోకి తేవాలనడం పొరపాటే. సుప్రీంకోర్టులోనూ కొందరు అవినీతిపరులున్న విషయాన్ని నేను పేర్లతో సహా సీజేకు చెప్పాను. కొందరు వ్యక్తుల కారణంగా... వ్యవస్థను నాశనం చేసే పరిస్థితి రాకూడదు.

**ప్రశ్న : రాజకీయ వ్యవస్థ, సమాజం మారకుండా కేవలం లోక్‌పాల్ లాంటి వాటి వల్ల ఏమైనా బాగుపడుతుందా?**

**జేపీ :** లోక్‌పాల్ వల్లే జరుగుతుంది అనుకోనక్కర్లేదు.. అలాగని ఇది పనికిరాని వ్యవస్థా కాదు. వ్యవస్థను బాగుచేయడంలో అందరి పాత్రా ఉండాలి.

**ప్రశ్న : రాజకీయాల్లోకి వచ్చాక బాధకు గురయ్యారు కదా?**

**జేపీ :** నేను అప్పుడూ ఇప్పుడూ ఏనాడూ అలా అనుకోలేదు. శాసన సభలో ఆ సంఘటన జరిగినప్పుడు మీరంతా చూశారు. అది దురదృష్టకరం అనుకున్నానంతే. ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా దాడులకు గురయ్యా. ఓసారి నా కారు ధ్వంసం చేశారు. కానీ కంటికి కన్నే బదులైతే లోకమంతా గుడ్డిదే అవుతుంది.

**ప్రశ్న : రాజకీయాల్లో మీకు కులతత్వం ఆపాదించారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటారని అంటగట్టారు?**

**జేపీ :** నేను కాంగ్రెస్‌కు, బిజేపీకి, టిడిపికి... అందరికీ అనుకూలమే. కానిదెవరికి? సంకుచితత్వంతో ఆలోచించే వాళ్లకే అలా అనిపిస్తుంది. ఎన్నికల తర్వాత చంద్రబాబు నాపై ధ్వజమెత్తారు. మా 2% ఓట్ల వల్లే తాము ఓడామన్నారు. అలాగైతే కులతత్వం ఉందని ఎలా అంటారు.

**ప్రశ్న : చంద్రబాబు మీ పార్టీని విలీనం చేద్దామని ప్రతిపాదించలేదా?**

**జేపీ :** లోక్‌సత్తా అనగానే అలాంటి మాట ఎవరూ అనలేరు. రాజకీయాలంటే నాయకులు చాలా జాగ్రత్తగా ఆలోచిస్తారు. అది ఎవరైనా అంతే. కొంత హుందాతనం.. ఇలాంటివన్నీ వస్తాయి. నాకు ఎవరి మీదా ద్వేషం లేదు. ప్రేమా లేదు. చిరంజీవి చాలా మంది చేయలేని పని చేశారు. వ్యవస్థను బాగుచేయడానికి ఒక ప్రయత్నం చేశారు. విఫలం అయ్యారని కూడా అనక్కర్లేదు. అసలు సీఎం అయ్యాక ఏం చేయాలో కూడా తెలియకుండానే సీఎం అయిపోవాలనుకోవడం తప్పు. పార్టీ నడవడం ఎంత కష్టమో నాకు తెలుసు. మా పార్టీకి వచ్చే ప్రతి పైసా చెక్కు రూపంలోనే వస్తుంది. జనాన్ని డబ్బు పెట్టి తీసుకురావడం, ఆర్భాటంగా సభలు పెట్టడం ఇదంతా వెర్రి. ప్రజలను మనుషుల్లా చూడాలి. గొర్రెల్లా కాదు.

**ప్రశ్న : గతంలో వచ్చినన్ని ఓట్లు ఈసారి వస్తాయంటారా?**

**జేపీ :** అంతకు పదిరెట్లు రావడం ఖాయం. ప్రజలు ఎల్లకాలం మోసపోరు. ఆనాడే లోక్‌సత్తాకు 15% ఓట్లు, 10% సీట్లు వచ్చి ఉంటే ఈ రాష్ట్ర చరిత్ర మారేది.

**ప్రశ్న : తెలంగాణ సమస్య పరిష్కారం అవుతుందా?**

**జేపీ :** ఢిల్లీ వాళ్లకు ఏ మాత్రం విజ్ఞత ఉన్నా అయ్యి తీరాల్సిందే. ఏదో ఒక స్థిర నిర్ణయం త్వరగా చేయాలి. రాష్ట్రం ఇప్పటికే నష్టపోయింది.

**ప్రశ్న : రాజకీయాల్లోకి వచ్చాక పదేపదే కన్నీళ్లు పెట్టుకున్నారు. అందుకు కారణం ఏంటి?**

**జేపీ :** చిన్నప్పటి నుంచి రాజ్యాంగాన్నే నేను ప్రాణంగా ప్రేమించాను. మరి నేనున్న సభలో ఒక చట్టం రావడానికి వీల్లేదని నేను అన్నప్పుడు.. మేం పట్టించుకోం అని వాళ్లంటే ఆ క్షణం బాధ తన్నుకొచ్చిన మాట వాస్తవం.

**ప్రశ్న : వైద్య విద్య చదివేప్పుడు ఏవరినైనా ప్రేమించారా?**

**జేపీ :** మేమంతా చాలా పిరికివాళ్లం. గ్రామాల నుంచి వచ్చినవాళ్లం. అడపిల్లలతో మాట్లాడాలంటేనే భయం. కానీ మెడిసిన్‌లో ఐదారేళ్లు చదువుతాం కాబట్టి కొందరు అమ్మాయిలతో మంచి స్నేహం ఏర్పడింది.

**ప్రశ్న : జగన్ పార్టీ భవిష్యత్తు ఎలా ఉంటుందని మీ అంచనా?**

**జేపీ :** మన జ్యోతిషం చెప్పలేం. కాని స్థానికంగా తాత్కాలికంగా ఉండేది వేరు. ఓ కుటుంబం ప్రభావం ఆ జిల్లాలో బాగా ఉంది, అధికార... ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పులు తోడైనప్పుడు విజయాలు సాధ్యమే. నిజానికి జగన్‌కు అతిపెద్ద మిత్రులు చంద్రబాబు, సోనియాలే. ప్రతిరోజు ఆయన గురించి చెబుతూనే ఉన్నారు.

**ప్రశ్న : మీకు బాగా సంతృప్తి కలిగించిన సంఘటన ఏంటి?**

**జేపీ :** ప్రకాశం జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం. ■

# ప్రతిష్టంభనలో లోక్‌పాల్ బిల్లు

## చిత్తశుద్ధి లేని ప్రభుత్వం - పరిణతి ప్రదర్శించని పౌరనేతలు

- డి.వి.వి.యస్.వర్మ

పౌరనేతల బృందంతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. దీంతో ప్రభుత్వం అఖిలపక్ష భేటీకి తెరతీసింది. జూలై 3న ముహూర్తం కూడా నిర్ణయించింది. లోక్‌పాల్ బిల్లుపై కొత్త వేదిక రావడంతో చర్చ మళ్లీ మొదటికొచ్చింది. ఇది ప్రభుత్వం చేసే చివరి ప్రయత్నంగా కనిపిస్తున్నది. అఖిలపక్షభేటీలో కూడా ఏకాభిప్రాయం కొరవడితే ప్రభుత్వం ఏం చేస్తుంది అన్నదే ప్రశ్న. మహిళా రిజర్వేషన్ల బిల్లు లాగే ఏకాభిప్రాయ సాధనకు కృషి కొనసాగిస్తామని ఆ తర్వాతే బిల్లు పెడతామని ప్రభుత్వం తప్పించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. లేకపోతే లాంఛనంగా బిల్లుని ప్రవేశపెట్టి ఏకాభిప్రాయ సాధన తర్వాతే ఆమోదానికి పెడతామని బుకాయించవచ్చు. ప్రభుత్వం తనంతట తానే బిల్లు పెట్టే అవకాశాలు లేవు. భాగస్వామ్యపక్షాలలో కూడా ఏకీభావం లేదు. మొత్తంమీద లోక్‌పాల్ బిల్లు చట్టం కావడం కంటే అటక ఎక్కడానికే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**చర్చల ధోరణి :** లోక్‌పాల్ బిల్లుపై ప్రభుత్వ ప్రతినిధులకీ అన్నా బృందానికి మధ్య సమావేశాల మీద సమావేశాలు జరిగాయి. చర్చలు సజావుగా సాగుతున్నట్టు ప్రకటనలు కూడా ఇచ్చారు. కాని అంతిమంగా చర్చలు ఫలించలేదు. ఉభయ పక్షాలూ ఏకాభిప్రాయ సాధనకు గట్టి ప్రయత్నాలు చేసినట్టు కనిపించడం లేదు. ఎందుకంటే వాద ప్రతివాదనలకే వారు ప్రాధాన్యతనిచ్చారు. ఒకరి మీద ఒకరు పైచేయి సాధించుకోడానికే ప్రయత్నించారు. ప్రభుత్వ ప్రతినిధులు



అనాలోచితమైన వ్యాఖ్యలు చేస్తే తిరిగి దీక్షలకు సిద్ధమంటూ పౌరనేతలు ప్రతిస్పందించారు. అంతేకాని ఈ చర్చల కొనసాగింపుకు ప్రత్యామ్నాయ మార్గాలను వారు అన్వేషించలేకపోయారు. అంగీకారం అంశాలపై అఖిలపక్షంతో చర్చిద్దామన్న అభిప్రాయాన్ని పౌరనేతలే ప్రతిపాదించగల పరిణతిని ప్రదర్శించలేకపోయారు. అలాగే అన్నా బృందంతో కలిసి ప్రతిపక్ష భేటీని నిర్వహిస్తామని ప్రకటించే విజ్ఞతని ప్రభుత్వపక్షం ప్రదర్శించలేకపోయింది. అలాంటి అర్థవంతమైన చర్చకు ఉభయపక్షాలు ప్రయత్నించివుంటే చర్చలు విఫలం కావడానికి బదులు రాజకీయ పార్టీలతో మరింత విస్తృతస్థాయిలో ఏకాభిప్రాయ సాధనకు మార్గం సుగమం అయివుండేది. ఇప్పుడు రాజకీయ పక్షాలు ప్రభుత్వ బిల్లుపై ఎలా స్పందిస్తాయన్నది కీలకం కానుంది. ఇప్పటికే వామపక్షాలు చట్టసభలనీ, న్యాయవ్యవస్థనీ, లోక్‌పాల్ పరిధిలోకి తేవడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వార్త లొచ్చాయి. బి.జె.పి. తన పాలనకాలంలో తెచ్చిన లోక్‌పాల్ బిల్లులో న్యాయ వ్యవస్థను, ప్రధానిని దాని పరిధిలోకి తేలేదు. ప్రస్తుతం ఆ పార్టీ వైఖరి ఇంకా స్పష్టం కాలేదు.

అన్నా బృందం తమ ఉద్యమ కాలంలో రాజకీయ పక్షాలను నిరసించాయి. వారిని వేదిక దగ్గరకు కూడా అనుమతించలేదు. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. రాజకీయ పక్షాలను ఒప్పించేందుకు ఆ బృందం ప్రతి రాజకీయ పార్టీ తలుపుతట్టి వారితో సంభాషిస్తున్నారు. స్వానుభవం అయితేగాని తత్వం బోధపడదన్నట్టు ఇప్పటికైనా రాజకీయం తప్పనిసరి అన్న గుర్తింపు రావడం హర్షణీయం. రాజకీయాల్ని ద్వేషించడం కంటే రాజకీయాన్ని మార్చడం ఒప్పించడం ప్రధానం అన్న ధ్యాస కలిగితే ఈ ఉద్యమానికి మేలు జరుగుతుంది.

**విస్మరణకు గురైన అంశాలు** : ఇంతవరకు జరిగిన చర్చలలో కీలకమైన అంశాలు విస్మరణకు గురైనట్టు కనిపిస్తున్నది.

అవినీతిని నిరోధించడానికి ఎలాంటి లొసుగులు లేని ఒక బలమైన చట్టం అవసరం. ఈ చట్టం దేశానికి, రాష్ట్రాలకు వర్తించేదిగా వుండాలి. లేకపోతే రాష్ట్రాలలో అవినీతిని అడ్డుకట్టవేసే చట్టాల కోసం మరికొన్ని సంవత్సరాలు వేచివుండాల్సి వస్తుంది. సమాచారహక్కు చట్టం తరహాలో ఒకే చట్టం ద్వారా దేశంలో లోక్‌పాల్ వ్యవస్థని, రాష్ట్రాలలో లోకాయుక్త వ్యవస్థలనీ ఏర్పాటు చెయ్యడం అవసరం. జాతీయస్థాయిలోలాగే రాష్ట్రాలలో లోకాయుక్తల నియామకానికి అదే తరహా నియమావళి రూపొందాలి.

ఇలాంటి బలమైన చట్టం వుంటేనే సరిపోదు. నిజంగా అవినీతిపరులపై కేసులు పెట్టినప్పటికీ వారికి శిక్ష పడాలంటే ప్రాసిక్యూషన్‌ను ప్రభుత్వం నుండి వేరు చెయ్యాలి. అంటే లోక్‌పాల్, లోకాయుక్తల పరిధిలో స్వతంత్ర ప్రతిపత్తి గల ప్రాసిక్యూషన్ వ్యవస్థ వుండాలి. లేకపోతే కేసుల నమోదు వుంటుంది గాని ఎవరికీ శిక్షలు పడే అవకాశం దాదాపుగా వుండదు.




అలాగే అవినీతిపరుల ఆస్థులను జప్తు చేయడానికి నిర్దిష్టమైన ఏర్పాట్లు వుండాలి. ఈ అంశాలు లోక్‌పాల్ బిల్లుపై జరుగుతున్న అధికారిక చర్చలలో చోటు చేసుకోవడం లేదు. అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే చట్టం వుండాలి. నిష్పాక్షికంగా విచారణ జరిపే యంత్రాంగం వుండాలి. అవినీతి సొమ్ము కక్కించే ఏర్పాటు వుండాలి. ఇవి లేకుండా ఎందరిని చేర్చినా, తొలగించినా ప్రయోజనం వుండదు. కనీసం జులై 3 రాజకీయ పక్షాల భేటీలోనైనా ఇది ప్రధాన చర్చ కావాలి.

**అసంగతాలు :** అన్నా హజారే బృందం నిజాయితీని ఎవరూ శంకించలేరు. అవినీతిరహిత భారతదేశాన్ని రూపొందించాలన్న కాంక్షను ఎవరూ కాదనరు అంత మాత్రంచేత వారు చేసే

ప్రతిపాదనలన్నీ చర్చానీయాంశాలు కాకుండా పోవు. అన్నా బృందం ప్రతిపాదనలపై పత్రికల నుండి, ఇతర పౌరసమాజ నేతల నుండి విమర్శలు వస్తున్నాయి. వీటిని అన్నా హజారే బృందం పట్టించుకోవాలి. తమ ప్రతిపాదనలలోని డొల్లతనాన్ని సరిదిద్దుకోవాలి. లేకపోతే అవినీతిపై సాగించే పోరు అసలు లక్ష్యం దెబ్బతింటుంది. కొన్ని అసంబద్ధ ప్రతిపాదనలను పరిశీలించుకుందాం.

1. న్యాయవ్యవస్థను లోక్‌పాల్ పరిధిలోకి తేవడం అసంబద్ధమైనదిగా చాలామంది భావిస్తున్నారు. ఎందుకంటే.... న్యాయవ్యవస్థ నేరుగా రాజ్యాంగం నుండి పుట్టుకొచ్చిన సంస్థ. రాజ్యాంగ మౌలిక సూత్రాలను వ్యాఖ్యానించే సంస్థ, ప్రజల ప్రాథమిక హక్కులను, అధికార దుర్వినియోగాన్ని రాజ్యాంగబద్ధంగా అడ్డుకునే వ్యవస్థ. అలాంటి న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తిని కాపాడుకోవాలి. ఇలాంటి రాజ్యాంగ సంస్థమీద, పార్లమెంటు చట్టం ద్వారా వచ్చిన పెట్టుడు సంస్థకు ఆధిపత్యాన్ని కట్టబెట్టడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధం అవుతుంది. ప్రజలు ఈ న్యాయవ్యవస్థ మీద అచంచల విశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు. దానిని వమ్ము చెయ్యకూడదు. అదే సమయంలో న్యాయవ్యవస్థలో అవినీతి ఆశ్రిత పక్షపాతం చొరబడ్డాయి. దానిని అంతం చెయ్యాలి. అందుకు తగిన ప్రత్యేక ఏర్పాటు నేషనల్ జ్యుడీషియల్ కమిషన్ ద్వారా చేయడమే సముచితంగా వుంటుంది.
2. చట్టసభలలో సభ్యుల ప్రవర్తనను లోక్‌పాల్ పరిధిలోకి తేవడం రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైంది కాదు. చట్టసభల స్వయంప్రతిపత్తి అందులో సభ్యులకు గల స్వేచ్ఛ మీద ఆంక్షలను రాజ్యాంగం అనుమతించదు. అందుచేత చట్టసభల జోలికి పోకుండా చట్టసభల సభ్యుల అవినీతికి మాత్రమే లోక్‌పాల్ పరిమితం కావడం మంచిది.
3. లోక్‌పాల్ పరిధిలో ఉన్నతోద్యోగులతోపాటు ప్రతి ఉద్యోగినీ తీసుకురావాలనేది సూత్రప్రాయంగా బాగానే కనిపిస్తున్నా 'మంది ఎక్కువైతే మజ్జిగ పల్చన అవుతుంద'న్నట్లు కోట్లాది మందిని దీని పరిధిలోకి తెస్తే పెద్ద చేపలు తప్పించుకుని చిన్న చేపల్ని పట్టడం ప్రధానమౌతుంది. అసలు లక్ష్యం దెబ్బతింటుంది.

   దీంతోపాటు రేషన్‌కార్డుల జారీ, పాస్‌పోర్టుల జారీ, ఇతర ప్రభుత్వ సేవలలో అలసత్వాన్ని, అవినీతిని నిరోధించటానికి మొత్తం పాలనావ్యవస్థలన్నింటినీ లోక్‌పాల్ పరిధిలోకి తేవడం శిరోభారమే తప్ప కార్యసాధనకు మార్గం కాదు. ఇప్పటికే ఉన్న సి.వి.సి., సి.బి.ఐ. వివిధ శాఖల విజిలెన్స్ విభాగాలున్నాయి. ఈ సంస్థలను లోక్‌పాల్‌లో సభ్యులుగా చేసి వారికి మార్గదర్శకత్వాన్ని ఇవ్వటం ప్రయోజనకరంగా వుంటుంది.
4. ప్రధాన మంత్రిని లోక్‌పాల్ పరిధిలో వుంచాలా లేదా అన్నది మాత్రమే వివాదాస్పద అంశంగా వుంది. ప్రధాని పదవిని రాష్ట్రముఖ్యమంత్రుల పదవులతో పోల్చదగినది కాదు. ముఖ్యమంత్రి లేకుండా రాష్ట్రంలో పాలన సాగిపోవడానికి రాష్ట్రపతి పాలన వుంది. కాని దేశానికి ప్రధాని లేకుండా క్షణం కూడా సాగదు. అక్కడ రాష్ట్రపతి పాలనకు వీలులేదు. ఇందులో ఇమిడి వున్న రాజ్యాంగ లక్ష్యాలను విస్మరించి మంత్రులలో ప్రధాన మంత్రి కూడా ఒకరు అనే వాదన విజ్ఞతతో కూడినది కాజాలదు. విధానపర నిర్ణయాలకీ, దేశభద్రతకీ సంబంధించిన ఇలాంటి కీలకమైన పదవిని నిరంతర అస్థిరత్వంలోకి నెట్టే పని ప్రయోజనానికంటే ప్రమాదాలను తెస్తుంది. ప్రత్యామ్నాయంగా ప్రధానిని పార్లమెంటుకు జవాబుదారీతనం చెయ్యడమే ఉచితంగా వుంటుంది.

చివరిగా భవిష్యత్‌లో చట్టాల రూపకల్పనలో పౌరసమాజ నేతలతో చర్చల్ని జరిపేది లేదంటూ కేంద్రమంత్రి కపిల్ సిబాల్ తాజాగా చేసిన ప్రకటన పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమైంది. ఒకపక్క జాతీయసలహామండలిలో పౌరసమాజ ప్రముఖుల సలహాలను శిరసావహించటానికి అభ్యంతరం లేని సిబాల్‌కి పౌరసమాజనేతలతో చర్చలు జరపడంలో అభ్యంతరమేమిటో ఆయనే వివరించారు. ప్రజల భాగస్వామ్యాన్ని తుంగలోకి తొక్కే ఈ ప్రకటనని పౌరసమాజం ముక్తకంఠంతో ఖండించాలి.

న్యాయవ్యవస్థని, ప్రధానమంత్రిని లోక్‌పాల్ పరిధిలోకి తీసుకురావాలన్న ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.యస్.వర్మ వెల్లడించిన అభిప్రాయాన్ని పౌరసమాజం నేతలు పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పటికేనా ప్రభుత్వపక్షం ప్రతిపక్ష పార్టీలు పౌర సమాజ నేతలు భేషజాలకు పోకుండా చర్చలలో ప్రతిష్టంభనను తొలగించి ఏకాభిప్రాయంతో బలమైన లోక్‌పాల్ చట్టం ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చెయ్యాలి. లేకపోతే ప్రజలు ఎవరినీ క్షమించరు. ■

# ప్రమాణాలు పాటించని భూపందేరాలను రద్దుచేయాలి

## శాసనసభలో డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రసంగ పాఠం

**డా॥ఎన్.జయప్రకాష్ నారాయణ్ :** అధ్యక్షా, రీయిన్‌హోల్ నేబర్ అనే సుప్రసిద్ధ తత్వ వేత్త ఒక మాట అన్నారు. Man's capacity for justice makes Democracy possible. మనిషిలో ఉన్న ధర్మ నిరతి ప్రజా స్వామ్యాన్ని సాధ్యం చేస్తుంది. Man's inclination to injustice makes Democracy necessary. మనిషిలో ఉన్న అధర్మ ప్రవృత్తి ప్రజాస్వామ్యాన్ని అవసరం చేస్తుంది. కాని ఈ సభలో భూముల గురించి, ప్రభుత్వానికి ఇచ్చిన అధికారాన్ని వినియోగించిన తీరును గూర్చి, స్పెషల్ ఎకనామిక్స్ జోన్స్ గురించి, పారిశ్రామిక ప్రగతి గురించి మనం చర్చిస్తున్నాం. మొదట ఒక విషయాన్ని మా పార్టీ తరపున స్పష్టం చేస్తున్నాం. వ్యవసాయానికి, పారిశ్రామికీకరణకు మధ్య ఏ రకమైన వైరుధ్యం లేదు. మన రాష్ట్రంలో 3.50 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి వుంది. మొత్తం పరిశ్రమలకు మనం ఇచ్చే భూమి లెక్కేసినా కూడా 1.50 లక్షల ఎకరాలు లేదా 1.75 లక్షల ఎకరాలు, అంటే అర్ధశాతం. ప్రతి రెండు వందల ఎకరాల వ్యవసాయ భూమికి ఒక ఎకరాన్ని మన పిల్లలకు ఉపాధి కలగడం కోసం, మన ఆర్థిక వ్యవస్థ పెరగడం కోసం, మన రాష్ట్రంలో పారిశ్రామికీకరణ జరగడం కోసం, రెండు వంద ఎకరాలకు ఒక ఎకరాన్ని కేటాయించినట్లయితే అది అన్యాయం కాదు. కాబట్టి ఈ భూమి కేటాయిస్తే వ్యవసాయం పోతుందన్న వాదనతో నేను ఏకీభవించను. సమస్య అక్కడ లేదు. సమస్యల్లా భూమి కేటాయింపుల్లో కనీస ప్రమాణాలు పాటించారా లేదా, ప్రజా ప్రయోజనాలు కాపాడారా లేదా అన్నది. భూమి కేటాయించడంలో మొట్టమొదట కావలసింది Due diligence, కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. ఇదే రాష్ట్రంలో గత ఐదేళ్లుగా ప్రభుత్వం ఉన్నప్పుడే వోక్స్ వ్యాగన్ కి రూ॥10 కోట్లో ఎంతో, కనీసం ఆకంపెనీకి వెళుతోందా లేదా, మధ్యలో ఎకడైనా తీనేస్తున్నాడా, ఏమి జరుగుతోందనేది చూడకుండా రూ॥10కోట్లు ఇచ్చేశాం. నేను ఆనాడు పౌర సమాజ ప్రతినిధిగా వున్నాను. రాజకీయ పార్టీలో కూడా లేను. కానీ ఖజనా నుంచి రూ॥10




కోట్లు అప్పనంగా, అక్రమంగా తరలిపోతున్నా పట్టించుకోని అధికారుల మీద మీరేమైనా చర్యలు తీసుకున్నారా? అధ్యక్షా, ప్రభుత్వ ఖజానాకు కావలి కుక్కలా ప్రభుత్వం వుండాలి. ప్రజల పన్ను డబ్బు ఇది. లేదా ఈ బిడ్డల బతుకులను తాకట్టు పెట్టి అప్పు తీసుకొచ్చిన డబ్బు ఇది. అలాగే ప్రజల ఆస్తులకు కావలి కుక్కల్లా వుండాలి. కానీ ఇది అప్పనంగా పోతుంటే కనీస ప్రమానాలు పాటించకపోతే అక్కడ ప్రభుత్వ నిర్లక్ష్యం నిరసించదగింది. రెండోది – నిజాయితీగా చేశారా లేదా? సాధారణంగా ప్రభుత్వం నుంచి ఒక ఆదేశం వస్తే,We give

the benefit of doubt. వారు చేసింది సక్రమంగా, నిజాయితీగా చేశారా? అని. కానీ ప్రభుత్వానికి కూడా like Caesar's wife, you must be above supicion. మీరు చేసే చర్యల్లో ఎక్కడా కూడా అతి చిన్న స్థాయిలో కూడా పొరపాటు జరిగింది, దురుద్దేశం వుందనే మాట వచ్చినట్లయితే, దానికి ఆధారాలు ఉంటే, ప్రభుత్వం విఫలమైనట్లు లెక్క. మూడోది- ప్రజా ప్రయోజనాలను కాపాడారా లేదా? ఇది కేవలం కొందరి ప్రైవేటు వ్యక్తుల కోసం పోయిందా లేక ప్రజా ప్రయోజనాలను కాపాడారా? నాలుగోది- పరిమితమైన సమజ వనరులను మీరు కేటాయిస్తున్నప్పుడు అది భూమి కావచ్చు, మైనింగ్ కావచ్చు, తీర ప్రాంతం కావచ్చు, మరొకటి కావచ్చు, అక్కడ కనీస జాగ్రత్తలు పాటించారా లేదా? ఐదవది- అసలు పోటీతో మీరు ఈ వనరులు కేటాయించారా లేక రహస్య ఒప్పందాలు చేసుకుని ఎవడు ఇష్టమైతే వాడికి వనరులు ఇచ్చారా? ఈ ఐదు ప్రమాణాలు చాలు అధ్యక్షా, నేను ఇంకే రకంగానూ పరిశీలించను, వ్యక్తిగత ఆరోపణలు చేయను, వీలైనంత వరకు వ్యక్తుల పేర్లు తీసుకురాను. కానీ ఈ ఐదు ప్రమాణాలు దెబ్బతింటే, దాన్ని ఈ సభలో నేను ప్రస్తావించక పోతే ఒక సభ్యుడిగా ఈ సభకు, ఈ రాష్ట్రానికి అన్యాయం చేసినట్లు లెక్క. నిన్న గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఓ పార్టీని ఉద్దేశించి... భూమి చుట్టూ ఆ పార్టీ తిరుగుతుందని మాట్లాడారు. దానిని నేను ఒప్పుకోను. ఈ రోజు రాజకీయం మొత్తం, భూమి చుట్టూ, ప్రభుత్వ వనరుల చుట్టూ, ఆస్తుల చుట్టూ తిరుగుతుంది. ఈ రోజు ప్రజల మనస్సుల్లో రాజకీయం పట్ల ఇంత జుగుప్సా పెరగడానికి కారణం – మేము ప్రభుత్వ ఆస్తుల్ని ప్రజల ఆస్తుల్ని కాపాడమని మిమ్మల్ని పంపిస్తే, మీరు దానిని సొంతం చేసుకోవడం కోసమే మీ శక్తంతా ఉపయోగిస్తున్నారు. అని ప్రజల మనస్సుల్లో చాలా బలంగా ఈ భావన నాటుకుంది.

అధ్యక్షా, ఏదైనా క్రొత్త విధానాలు చేపట్టినప్పుడు కొన్ని పొరపాట్లు దొర్లుతాయి. ఉదాహరణకి మొదట్లో విద్యుత్ ప్లాంట్లలో జాతీయ స్థాయిలో మనం చాలా పెద్ద తప్పిదాలను చేశాం. మనం కాస్ట్ ప్లస్ అనే పేరుతో ఎంత పెట్టుబడి పెట్టినా ఆ పెట్టుబడికి అంగీకరించి దాని మీద 16.5 శాతం వారికి లాభం రావాలని ఆ రకమైన రేట్లకు ఒప్పుకున్నాం. అధ్యక్షా, కాలక్రమేణా ఆ అనుభవాల నుంచే పాఠాలు నేర్చుకున్నాం. ఇప్పుడు కాంపిటేటివ్ బిడ్డింగ్ అంటున్నాం. అలాగే, భూ కేటాయింపుల్లో తప్పులు జరిగి ఉండొచ్చు. గతంలో ఈ వైపు ఉన్న మిత్రులు అధికారంలో ఉన్నప్పుడు, ఒక పొరపాటు జరిగింది. మిగతా విషయాలు నాకు తెలియదు, నేను ఒకటి మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. ఐఎంజీ కంపెనీకి కొన్ని వందల ఎకరాల భూమిని....

(అంతరాయం)

సరే అప్పటి ప్రభుత్వం. అసెంబ్లీ రద్దయిన తరువాత కూడా దానిని కట్టబెట్టారు. కనీస ప్రమాణాలను, జాగ్రత్తలను పాటించలేదు. ఆ కేసు గురించి నేను ఎందుకు చెబుతున్నానంటే, అంతకు కొన్నేళ్ల ముందు నేను అధికారిగా ఈ రాష్ట్రంలో ఉన్నాను. నా చివరి పోస్టింగు, ఈ రోజు మంత్రి గారు నిర్వహిస్తున్న ఏపీఐఐసీకి ఎండీగా నేను పని చేశాను. ఆ నాడు ఆ కంపెనీకి చెందిన వాళ్లు అనేక సార్లు నా మీద ఒత్తిడి తీసుకొచ్చారు. రాజకీయంగా ఏ ఒత్తిడి రాలేదు, లేను అబద్ధమాడటం లేదు. కానీ, ఎన్నిసార్లు ఒత్తిడి తెచ్చినా కూడా ఇది అసంబద్ధమైన పథకమని ప్రక్కన పెట్టాను. కానీ, ముందు చూపు లేకుండా వీళ్లేదో రాష్ట్రానికి ఒరగబెడతారనే భ్రమతో, ఇతర కారణాలతోనో కట్టబెట్టారు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత మీరు దానిని రద్దు చేశారు. రాష్ట్ర ప్రజలంతా ముక్తకరంతో మీరు చేసిన పని సరైందని హర్షించారు. కానీ, అంత తప్పు జరిగిందని తెలిసిన తరువాత, దానిని సరిదిద్దిన తరువాత అనంతరం ఆ తప్పు చేయకుండా ఉండే బాధ్యత ప్రభుత్వ పక్షానికి ఉందా లేదా? ముందు తప్పు చేసారంటే విషయం తెలియదు కాబట్టి, తప్పులు దొర్లాయి. ఎవరో వస్తుంటారు... నాకు అనుభవం ఉంది. అధికారంలోకి క్రొత్త ప్రభుత్వం రాగానే ఎంతో మంది కాగితాలు పట్టుకొని వస్తుంటారు. అయ్యా, మీరు ఒక్క కాగితం మీద సంతకం పెట్టండి, మేము రేప్రొద్దున ఒక్క శాతం వడ్డీ చొప్పున 10 బిలియన్ డాలర్లు ప్రభుత్వానికి ఇస్తామని వచ్చిన వాళ్లు నాకు తెలుసు. ఐటీ మంత్రి గారు తల ఊపుతున్నారు. ప్రతి మంత్రికి ఈ అనుభవమున్నది. రాష్ట్ర గవర్నర్ గారి దగ్గరకు, ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఇలాంటి వారు రావడం నాకు తెలుసు. ఒకసారి ఎవరో 10 బిలియన్ డాలర్లో, 15 బిలియన్ డాలర్లో తెస్తామని చెప్పిన వాడు.... పాపం ఆ నాటి ముఖ్యమంత్రి గారు అమాయకుడాయన. ఆయనకు నిజాయితీగా కోట్లు సంపాదించడం తెలుసు, కానీ దోచుకోవడం తెలియదు. ప్రభుత్వానికి డబ్బులేమైనా వస్తాయని ఆయన మమ్మల్నందరినీ పిలిపించి, చూడండి.. ఈయన డబ్బు తీసుకొస్తాడట. ఖజానా

ఖాళీగా ఉంది, మనకు ఒక్క శాతానికి వడ్డీకి ఇస్తానంటున్నాడు, ఈ సంగతి ఏమిటో చూడండంటే, నేను ఉన్నతాధికారిని, మేము ఆయనను కూర్చొబెట్టాం. కూర్చోబెడితే ఒక గంటైన తరువాత ఆయన మాకు చెప్పిందేమంటే.. సార్ ఈ రోజు మాకేమైనా అకామిడేషన్ ఏర్పాటు చేస్తారా అన్నారు. రాష్ట్రానికి 15 బిలియన్ డాలర్ల డబ్బులు తెస్తామన్న పెద్దమనిషి, రాత్రికి మాకేమైనా హోటల్ రూము, గెస్ట్ హస్ రూము ఇస్తారా అని అడిగారు. అప్పుడు మేము ప్రభుత్వానికి తెలియజేశాం. చాలా మంది తిరుగుతూ మోసం చేస్తున్నారు. బహుశా హవాలా డబ్బుగానీ, మాఫియా డబ్బుగానీ, అంతర్జాతీయ సంఘటిత నేరస్థుల డబ్బుగానీ వస్తున్నదేమో జాగ్రత్త పడండని వారికి చెప్పడం జరిగింది. అలా పొరపాట్లు జరగొచ్చు. కానీ జరిగిందని తెలిసిన తరువాత కూడా పట్టించుకోకపోతే అంతకంటే దారుణం మరొకటి లేదు.

అధ్యక్షా, ఇప్పుడు మీ దగ్గరకు సాక్ష్యాలతో సహా వస్తాను. రస్ ఆల్ ఖైమా అనేది గోచిపాతరంత దేశం మనందరికీ మనస్సుల్లో ఏముందంటే వెస్ట్ ఏషియాలో ఉన్న ప్రతి దేశానికి అపారమైన ఆయిల్ సంపద ఉందని, వాళ్లు కువైట్‌లాగా ఉన్నారను కుంటున్నాం. రస్ ఆల్ ఖైమా కి ఏ వనరులు లేవు. ఏ డబ్బులు లేవు. ఎందుకు కొరగాని దేశమది. ఆ దేశం పట్ల నాకు ఏ విధమైన దురుద్దేశం లేదు. 2008వ సంవత్సరంలో వాళ్లతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇది కేవలం ఒక నిర్దిష్టమైన ఆరోపణ చేస్తున్నాను. గవర్నమెంటు–గవర్నమెంటు ఒప్పందమన్నట్లయితే వేరే పోటీకి అవకాశముండదు. ఎవరు తప్పు పట్టలేరన్నా కారణంగా ప్రభుత్వంలో ఉన్న మౌలికమైన నిబంధనల్ని తుంగలోకి తొక్కడం కోసం ఈ ఒప్పందాన్ని సృష్టించారు.

దీనిలో పేర్కొన్న పేరు కాతర్ మసాద్. ఏవరీ కాతర్ మసాదనీ నేను ఇంటర్నెట్‌కి వెళ్లి చాలా జాగ్రత్తగా పరిశీలించాను. 2009వ సంవత్సరంలో అక్టోబర్, 13వ తేదీన న్యూయార్క్ సుప్రీంకోర్టులో ఇదే కాతర్ మసాద్ ఫైల్ చేసిన ఒక అఫిడవిట్ నాకు దొరికింది. ఈ పేరు ఆ పేరు కూడా ఒకటి కాదు, స్పెల్లింగ్ తప్పే కావచ్చు. ఆ మనిషి అవునో కాదో కూడా నేను చెప్పలేదు. ఎందుకంటే, సంతకం మాత్రం సుమారుగా ఒకే విధంగా కనిపిస్తుంది. కానీ, ఆ మనిషో కాదో నేను స్పష్టంగా చెప్పలేను. కానీ, ప్రభుత్వంతో ప్రభుత్వం ఇంత పెద్ద ఒప్పందం అన్నప్పుడు, కనీసం ఆ రస్ ఆల్ ఖైమా ప్రభుత్వానికి చెందిన దౌత్యాధికారులు, ప్రభుత్వ నాయకులు ఒక్కరు కూడా లేకుండా, ఎవడో ఒకానొక సంస్థకు అధిపతినని చెప్పుకున్న వాడిని కూర్చోబెట్టుకొని, మన మంత్రులు వారితో సంతకాలు పెట్టేసారు గానీ, కనీస ప్రమాణాలను పాటించలేదు. ఆ కాతర్ మసాద్ దీనిలోనేమో




KHATER అని పేరున్నది, అదే న్యూయార్క్ సుప్రీంకోర్టులో ఫైల్ చేసిన అఫిడవిట్‌లో KHATER అని పేరున్నది. స్పెల్లింగ్ మిస్టేకే కావచ్చు నాకు తెలియదు. నేను ఖచ్చితంగా అతడు సంతకం పెట్టలేదని అనలేను. కానీ, ఈ ఒప్పందాన్ని ఎంత ఆదరాబదరగా చేసుకున్నారంటే, అసలు వాడి పేరు సరిగ్గా రాశాడా లేదా? వాడు వాడా కాదా? ఎందుకు చేస్తున్నాం? ఆ దేశానికి వనరులున్నాయా లేదా? అనేది చూడకుండా ఒప్పందం చేసుకున్నాం.

అతడు న్యూయార్క్‌లో మరో మాట చెప్పాడు. మేము కేవలం రస్ ఆల్ ఖైమా లో మౌలిక సదుపాయలు కల్పించడం కోసం ఏర్పడ్డ కంపెనీ, రస్ ఆల్ ఖైమా లోకి 2.5 బిలియన్ డాలర్ల పెట్టుబడిని పెట్టిన ఖ్యాతి మాకున్నది అన్నాడు తప్ప, ప్రపంచంలో పోర్టుల నిర్వహణలో మాకు అనుభవమున్నదనిగానీ, ప్రపంచంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టే శక్తి మాకున్నదని గానీ,

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేస్తున్నామనే మాటలు పొరపాటున కూడా అతడు న్యూయార్క్ సుప్రీంకోర్టులో మాట్లాడలేదు. అధ్యక్షా, దీని వివరాలు మీకు కావాలంటే పంపిస్తాను, ఇంటర్‌నెట్‌లో కూడా దొరుకుతుంది.

ఎనిమిదిన్నర కోట్ల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వం, ఒక సంవత్సరానికి 1 లక్షా 28 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న ప్రభుత్వం, దగ్గర దగ్గర అయిదున్నర లక్షలు, ఆరు లక్షల కోట్ల రూపాయలు జీడీపీ ఉన్న రాష్ట్రం గోచిపాతరంత ఉన్న ఒక చిన్న దేశం, భూతద్దంతో చూస్తే కూడా కనిపించనంత దేశం. ఏ మాత్రం వనరులు లేని దేశం, ఆ దేశంలో ఒక సంస్థకు అధిపతిగా చెప్పుకుంటున్న వాడితో కళ్లు మూసుకొని సంతకాలు పెట్టారే... ఈ రాష్ట్ర ప్రతిష్టను కాపాడారా? ఈ రాష్ట్ర ప్రజలను కాపాడారా? లేకపోతే నడివీధిలో ఈ రాష్ట్ర పరువును తాకట్టు పెట్టారా? అధికార దుర్వినియోగం కోసమని చెప్పి... మీరనవచ్చు దీనిలో పొరపాటు ఉండవచ్చు గానీ దుర్వినియోగం ఎక్కడ ఉందని. అధ్యక్ష, 51 శాతం పెట్టుబడి పెడతామని చెప్పిన వాడు – నేను ప్రభుత్వ పక్షాన్ని సవాలు చేస్తున్నాను – ఈ రోజు వరకు ఒక్క శాతమైనా పెట్టుబడి వారి నుండి వచ్చిందా? ఎక్కడి నుంచి వస్తుంది? ఈ దేశంలో ఉన్న ప్రైవేటు కంపెనీకి రస్ ఆల్ ఖైమా లో ఉన్న ఇన్వెస్ట్‌మెంటు అథారిటీకి మధ్య ఒప్పందం కుదుర్చుకున్నామంటున్నారే, ఈ రెండింటికీ మధ్య ఒప్పందంలో అర్టికల్స్‌ని ఈనాటికైనా అమలు చేశారా? మన ప్రభుత్వం నుంచి రస్ ఆల్ ఖైమా ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపారా? జరపకపోతే కనీస ప్రమాణాలను పాటించే పద్ధతి ఇదేనా? ఇక్కడ ప్రభుత్వమున్నదా? లేక ఇక్కడేమైనా పచారి కొట్టు నడుపుతున్నామా?

అంతటితో ఆగలేదు. మన రాష్ట్రంలోని ఒక ప్రైవేటు సంస్థ ఈ రస్ ఆల్ ఖైమా లో ఉన్నటువంటి ఇన్వెస్ట్‌మెంటు అథారిటీతో మరలా ఇంటర్నల్ ఒప్పందం కుదుర్చుకున్నారు. కుదుర్చుకొని... వాడరేవు, అండ్ నిజాంపట్నం, పోర్ట్స్ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంటు. ఇంగ్లీషు పేరులాగా చాలా అద్భుతంగా ఉంది.

దానిలో పెట్టుబడి ఎక్కడి నుంచి వచ్చింది. రస్ ఆల్ ఖైమా వాళ్లు పెట్టుబడి పెడతారని, గవర్నమెంట్ టు గవర్నమెంట్ ఒప్పందం చేసుకున్న తరువాత పదుల వేల ఎకరాలను మరొకళ్లకు కట్టబెట్టే హక్కు ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు ఈ రస్ ఆల్ ఖైమా లేకుండా, పెట్టుబడి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనుకొని ఉంటే, ఎందుకని కాంపిటీటీవ్ బిడ్డింగ్ చేయలేదు మీరు. అంటే ఒక ప్రభుత్వం నుంచి మరొక ప్రభుత్వానికి మధ్య ఒప్పందం అనే దొంగ మాటలు చెప్పి, ఈ ప్రజలను ఏమార్చి, ఈ ప్రజలను మోసపుచ్చి, ద్రోహబుద్ధితో, ఈ రాష్ట్రంలో వనరులను కొంత మంది ప్రైవేటు వ్యక్తులకు కేటాయించడం కోసం ఈ ఒప్పందం చేశారనే విషయం స్పష్టంగా



**వాన్‌పిక్ ఇండస్ట్రియల్ పార్కు భూములు**

తేటతెల్లగా కనబడుతోంది.

అధ్యక్షా, కథ అంతటితో ఆగలేదు. ఉడికిందో, లేదో తెలుసుకోవాలంటే అన్నం అంతా చూడనక్కర్లేదు. నాలుగు మెతుకులు చాలు. అందుకనే నేను ఎక్కువ కేసుల్లోకి వెళ్లను. రెండు, మూడు కేసులనే నేను స్పష్టంగా వివరాలతో, ఆధారాలతో ప్రస్తావిస్తాను.

అధ్యక్షా, ఈ రస్ ఆల్ ఖైమా తో ఒప్పందం కుదుర్చుకున్న భారతీయ కంపెనీ వారేమి చేశారు. ఇక్కడేమో వెంటనే 2008, జూలై నెలలో వారికి కన్సెషన్ అగ్రిమెంట్ అయిపోయింది. అయిన కొద్ది కాలంలో వారేమి చేశారంటే, నేను చూపించే ఈ ఆధారం, ఇది భారత ప్రభుత్వంలో ఇన్‌కంట్యాక్స్ శాఖలో ఒక

ఉన్నతాధికారి సవివరంగా పరిశోధన చేసి ఇచ్చినటువంటి చట్టబద్ధమైన ఆదేశం ఇప్పుడు నా చేతిలో ఉంది. దీని కాపీ మీకు కావాలంటే నేను పంపిస్తాను.

అధ్యక్షా, ఏయే కంపెనీల వాళ్లు రాష్ట్ర ప్రభుత్వంతో లావాదేవీలున్న కంపెనీల వాళ్లు, ఈ రాష్ట్ర ప్రభుత్వం నుంచి భూమిని, సహజ వనరులను అప్పనంగా కొట్టేస్తున్న కంపెనీల వాళ్లు, ఈ రాష్ట్రంలో నిజాయితీగానే పెట్టుబడులు పెడతామని ముందుకు వచ్చిన కంపెనీల వాళ్లతో సహా, ఏ యే కంపెనీల వాళ్లు ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న వారి కుటుంబ సభ్యుల కంపెనీల్లో ఏ రీతిని పెట్టుబడులు పెట్టారన్నది సవివరంగా సాక్ష్యాధారాలతో అధికారికంగా భారత ప్రభుత్వంలోని ఆదాయ పన్నుశాఖ అధికారికంగా ఇచ్చినట్టువంటి నివేదిక ఇది, ఆదేశం ఇది. 2008-2009 Assessment Order అధ్యక్షా ఇది. ఆ సంవత్సరానికి ఒక ప్రైవేట్ కంపెనీకి సంబంధించినది. నేను పలాన కంపెనీ అని గానీ, పేర్లు గానీ ప్రస్తావించను. నా ఉద్దేశ్యం వ్యక్తుల మీద కాదు. కానీ, ఈ రాష్ట్రంలో ప్రజలకు అన్యాయం జరిగింది. ఈ రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాలకు దెబ్బ తగిలింది. ఇప్పటికైనా సవరించే ప్రయత్నం కావాలి. అందుకోసమే వివరాల్లోకి వెళ్లాల్సి వస్తోంది.

అధ్యక్షా, ఈ రస్ ఆల్ ఖైమా తో ఒప్పందం కుదుర్చుకున్నటువంటి కంపెనీ, భారతీయ కంపెనీ, మీరేమీ చేశారంటే 19 లక్షల 44 వేల షేర్లను 70 కోట్ల రూపాయలకు ఒక ప్రైవేట్ కంపెనీ షేర్లు కొన్నారు. నేను కూడా చిన్న చిన్న షేర్లు అంటే ఐదు వేలు, పదివేల రూపాయల లెవెల్‌లోనే ఉన్నాయి. నేను కూడా షేర్లు కొన్నాను. షేర్లు కొనడం తప్పు కాదు. కానీ, ఆ కంపెనీల్లోని భూమి, ఆ కంపెనీల్లో ఉన్నటువంటి భవనాలు దానికున్న అసలైన వనరులు. విచిత్రమేమిటంటే ఆ భూమి, భవనాలు ఉన్నవేమో వేరే కంపెనీ పేరుతో ఉన్నాయి. కేవలం విలువ నిరంతరం ప్రతి యేడాది డిప్రీషియేట్ అయ్యేటువంటి మిషనరీ మాత్రం, అలాగే కంపెనీల్లో జీతభత్యాలు ఇవ్వాల్సిన బాధ్యత, నష్టాలు, liabillities అవన్నీ కలిపి వేరే కంపెనీ ఉంది. ఆ వేరే కంపెనీలో భూమి లేకుండా, భవనాలు లేకుండా కేవలం మిషనరీ, కేవలం ఉద్యోగుల జీతభత్యాలు, కేవలం గాలిలో డబ్బు కలిసిపోయేది దాంతో కంపెనీ పెడితే, దాని ప్రమోటర్ల షేర్ల 2 కోట్ల 35 లక్షల షేర్లుంటే, 23 కోట్ల 50 లక్షలు వారి పేరుతో పెట్టాం. అది ఎట్లా సాధ్యమైందంటే ఆ విషయాల్లోకి నేను వెళ్లను. ఆ విషయాలను ఇన్‌కంట్యాక్స్ అధికారులు చూస్తారు. ఆ విషయాలు నాకు తెలియదు. కానీ, ఈ మిగితా వాళ్లంతా, ఈ రస్ ఆల్ ఖైమా వారితో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీతో సహా కూడా మిగిలిన వారంతా కలిపి, నేనే చాలా జాగ్రత్తగా అంకెలు లెక్కేశాను. 79 లక్షల 43 వేల షేర్లు.

అధ్యక్షా, వాటి face value 23.50 కోట్ల రూపాయల ప్రమోటర్స్ పెడితే, వీటి face value 7 కోట్ల 94 లక్షలు, అంటే మొత్తం పెట్టుబడుల్లో నాలుగో వంతు కూడా లేదు. ఎందుకంటే, 23.50 plus 7.94 crores కలిపితే మొత్తం 31.00 కోట్లు అయ్యింది. 31.00 కోట్లల్లో ఇది 25 శాతం కూడా లేదు. కానీ, దాని కోసం వీళ్లు పెట్టినటువంటి డబ్బు 292 కోట్ల రూపాయలు. మీరివ్వవచ్చు ఏమనంటే, తప్పేముందండి, చాలా గొప్ప కంపెనీ స్థాపిస్తే, చాలా గొప్పగా ఆదాయం వచ్చే అవకాశముంటే, చాలా దూరదృష్టి కల్గినటువంటి వాళ్లు కాబట్టి, ఋషుల్లాంటి దివ్య విచక్షణ ఉన్నటువంటి వాళ్లు కాబట్టి, వాళ్లు భవిష్యత్తులో పిల్లలకు లాభాలోస్తాయని కంపెనీలను పెట్టారని చెప్పి. ఆ విషయంలో కూడా నేను చూశాను. ఆ కంపెనీకి 31, మార్చి 2010 నాటికి 320 కోట్ల రూపాయల నికర నష్టం ఉన్నట్టు తేలింది. Cumulative losses as on 31st March, 2010 is 320 Crores. కరెక్టుగా అయితే 319 కోట్ల 60 లక్షల రూపాయలుంది. నేను కొంచెం nearest కోటికి దాన్ని తీసుకువచ్చాను. దీనిలో, ఇన్‌కంట్యాక్స్ ఆర్డర్‌లో మూడు కంపెనీల గురించి చాలా స్పష్టంగా చూపించారు. రాష్ట్రంలో భూముల కేటాయింపు ప్రముఖుల కుటుంబాలకు చెందిన సభ్యుల కంపెనీలలో, నష్టాలు వస్తున్న ఈ కంపెనీలలో ఏ రకమైన ఆస్తులు లేనటువంటి కంపెనీలలో కేవలం, మిషనరీ మాత్రమే చూపెట్టి, డిప్రీషియేషన్ చూపిస్తున్న కంపెనీలో, జీతాలు మాత్రమే చెల్లించి, ఆదాయం లేనటువంటి కంపెనీలో, ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ ఉన్న కంపెనీలో పెట్టుబడులు పెట్టడానికి, రాష్ట్రంలో భూముల కేటాయింపుకు చాలా స్పష్టమైన సంబంధాన్ని ఇన్‌కంట్యాక్స్ అధికారులు నిర్ధారించారు.

అధ్యక్షా, ఉదాహరణకు అరబిందో గ్రూప్, అది నిజమైన గ్రూప్, Genuine pharmacy group. వాళ్లు ఎక్కడ కూడా తప్పు చేసినటువంటి గ్రూప్ కాదు. వారికి మహబూబ్‌నగర్ జిల్లాలో పోలేపల్లి గ్రామంలో, చాలా మంది సభ్యులకు బహుశా పోలేపల్లి

గుర్తు ఉంటుంది. APIIC కోసం నిరుపేదలకు సంబంధించిన భూమిని సేకరించారు. నేను పోలేపల్లి గ్రామంలో ఒక మూడు గంటల సమయం ఎప్పుడో నాలుగు యేళ్ల క్రితం గడిపాను, ఆనాడు ఆ గ్రామంలో చికెన్ గున్యా వస్తే, ప్రతి ఒక్కరు కూడా ఆ గ్రామంలో ఆ వ్యాధికి గురైనారు. కనీసం ఆ వ్యాధికి వైద్య చికిత్స పొందే శక్తి కూడా లేక, ప్రభుత్వ ఆసుపత్రులు పట్టించుకోక, ప్రైవేట్ డాక్టర్ల వద్దకు పోతే, వాళ్లు పది రూపాయలకో, ఇరవై రూపాయలకో నొప్పి తగ్గే మందులు ఇవ్వాల్సిన దానికి వేల రూపాయలు ఖర్చు పెట్టించేసి ఆ గ్రామాన్ని గందరగోళం చేశారు. నిరుపేద గ్రామం అది. మా భూములు పోయినా, మా బ్రతుకు తెరువు పోయింది. మాకు కూలీ, నాలీ కూడా లేకుండా పోయిందని వాళ్లు ఏడుస్తున్న గ్రామంలో, ఇప్పటికైనా వాళ్లకు కనీసం కొంతైనా డబ్బు ఇచ్చిన సంఘటన జరిగిందో, లేదో నాకైతే వాస్తవం తెలియదు. నాకు తెలిసినంత వరకు డబ్బు ఇచ్చినట్టు సమాచారం లేదు. సభలో ఉన్న ఆ జిల్లా మంత్రిగారైన శ్రీమతి డి.కె.అరుణ గారికి ఏమైనా తెలుసేమో, ఎందుకంటే అది వారి జిల్లా కాబట్టి.

(ఆ సందర్భంలో మంత్రిగారైన శ్రీమతి డి.కె. అరుణ గారు పరిహారం ఇచ్చారని మైక్ లేకుండా చెప్పారు.)

అధ్యక్షా, రైతుల దగ్గర ఆనాడు బహుశా లక్షకో, యాభైవేల రూపాయలకో, లక్షన్నరకో ఎకరం భూమిని ప్రభుత్వం తీసుకోవడం జరిగి ఉంటుంది. రెండు కంపెనీలకు అంటే, దీనిలో వాన్‌పిక్‌కే కాకుండా, అరబిందో కంపెనీకి మరో కంపెనీ హెటెరో గ్రూప్ ఆఫ్ కంపెనీకి, అది కూడా Genuine pharmacy group వారిద్దరి దగ్గర కూడా పెట్టుబడులను ఇందాక చెప్పిన రీతిలోనే తీసుకుని, వారికి SEZ క్రింద స్థలాలను ఇచ్చారు.

అధ్యక్షా, మహారాష్ట్రలో బహుశా 1983-84వ సంవత్సరమని నాకు గుర్తు ఉంది. అంతులే గారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు. ఆనాడు అంతులే చేసింది. ఇవాల్టితో పోలిస్తే పాపం చాలా నిజాయితీగా, ధర్మంగా పనిచేశారు ఆయన. సిమెంట్‌లో కూడా ఆయనేమి దోచుకోలేదు. ఆనాడు సిమెంట్ పర్మిట్లు ఉన్న రాజ్యం, లైసెన్స్ పర్మిట్లు ఉన్న రాజ్యం అది. కాబట్టి పరిశ్రమలకు గానీ, కట్టడాలకు గానీ సిమెంట్ కావాలంటే, ఎవరో ఒకరు ఆ పర్మిట్ ఇస్తేనే సిమెంట్ వస్తుంది. ఆయనేమి చేశాడంటే, ఇందిరా ప్రతిభా ప్రతిష్టాన్ అని ఒకటి, మరొకటి ఆమె పేరుతోటే మరొక ప్రతిష్టాన్ అనే పేరతో రెండు ట్రస్ట్‌లను ఏర్పాటు చేశాడు. ఆయన పాపం సదుద్దేశంతో వాటిని ఏర్పాటు చేశాడు. అవి Genuine Voluntary Organizations. నిరుపేదలకు చదువు కోసమో, ఇతర రంగాల్లోనో మనం స్వచ్ఛంద సంస్థగా విరాళాలు సేకరించి, వారి కోసం ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో వాటిని ఏర్పాటు చేశారు. దాంట్లో ఏమీ చేశారంటే, మీకు సిమెంట్ పర్మిట్లు కావాలంటే, బస్తాకు పది రూపాయలు ఈ ట్రస్ట్‌లో పెట్టమని అడిగితే వాళ్లు చాలా సంతోషంగా అందులో పెట్టాశారు. ఇంతకంటే అన్యాయం అక్కడ జరగలేదు. ఆయనకి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవి పోయింది. ఆ రోజు మైనారిటీ నుండి వచ్చిన ప్రముఖ నాయకుడి భవిష్యత్తు చాలా బాగా ఉంటుందన్న తరుణంలో ఆయన రాజకీయ భవిష్యత్తు సమాధి అయింది. నేను అప్పట్లో ముఖ్యమంత్రిగారి కార్యదర్శిగా ఉండగా, వాటి ప్రభుత్వం ఒక అనాలోచితమైన నిర్ణయం తీసుకొన్నది. రెండు రూపాయల కిలో బియ్యం పథకానికి డబ్బు లేదని ప్రజల నుండి విరాళాలు సేకరిస్తామని ప్రకటన చేసారు. పెద్దలు చంద్రబాబునాయుడుగారు, అశోక గజపతిరాజుగారు ఆ రోజు మంత్రులుగా ఉన్నారు, వారికి తెలుసు. వారు సదుద్దేశ్యంతోనే చేసారు. నేను వద్దని చెప్పాను. అలా చేస్తే డబ్బు రాదు. పరువు పోతుందని చెప్పాను. డబ్బు వస్తే సంతోషం అని చెప్పాను.



**పోలేపల్లి సెజ్ భూములు**

వారు డబ్బు వస్తుందనే ఆశతో ఉన్నారు.

ఒక రోజు మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక పరిశ్రమ ఖాయిల పడిందని చాలా కాలం నడవడం లేదని ఒక పారిశ్రామికవేత్త నా దగ్గరకు వచ్చారు. హేతుబద్ధమైన కోరిక కోరారు. వారు కోరిందేమంటే, విద్యుత్ బకాయిలు ఉన్నాయి. పరిశ్రమలు ప్రారంభిస్తామని కోట్లాది రూపాయలు పెట్టిన వాడిని, విద్యుత్ బకాయి ఉందని, ఎలక్ట్రిసిటి బోర్డ్‌తో ఒప్పందం ఉంది. విడిగా లోడ్ ఉపయోగించలేదు కాబట్టి మాకు పెనాల్టి తొలగించమని కోరారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత ఉంది. పరిశ్రమలు పెట్టుకోలేము. కాబట్టి పెనాల్టీని రాయితీగా ఇవ్వమని కోరారు. వారు చెప్పింది సబబే అని నాకు అనిపించి, తప్పకుండా ఈ విషయం పరిశీలిస్తాను, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతాననీ, ఇది మీ ఒక్కరి సమస్య కాదు, అందరికి సంబంధించింది, అందరికి చేయాలనీ, తప్పకుండా ప్రభుత్వ సానుభూతితో పరిశీలిస్తుందని చెప్పడం జరిగింది. వెంటనే నేను ఆ మేరకు ఏపిఎస్ఇబి., వారికి పంపించాలని ఒక నోట్‌ను కూడా డిక్టేట్ చేయడం జరిగింది. అయితే అప్పుడే అతను ఒక పెద్ద తప్పును చేసారు. నాకు ఈ పని చేసి పెట్టండి, కావాలంటే ముఖ్యమంత్రిగారి నిధికి రెండు రూపాయల కిలో బియ్యం పథకానికి నేను ఎంతో కొంత డబ్బును ఇస్తానని చెప్పారు. వెంటనే, ఆ మరుక్షణమే ఆయనను బయటకు పంపించి, ఆ నోట్‌ను చింపివేసాను. ఏ విధంగా ఆలోచించానా, ప్రభుత్వానికి డైరెక్ట్‌గా డబ్బును ఇస్తామంటున్నారు. మీరు ఇది చేయిస్తే అలా చేస్తానని వారు చెప్పారు. ఎవరితో మాట్లాడుతున్నది ఆయనకు తెలియదు కాబట్టి అలా మాట్లాడారు. ప్రభుత్వంలో ఉన్నవారు like Ceasors wife they should be above suspicion. There is an absolute nexus in between Governmental benefits accrued to the people and the money that has gone to the individuals who are close to those in the Government. This is an act of blatant corruption.



తూర్పుగోదావరి జిల్లా యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురంలో సెజ్‌కోసం సేకరించదలచిన పొలాల వద్ద బైఠాయించిన రైతులు

ఏ మాత్రమూ సందేహం లేదు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ ఆక్ట్ క్రింద......

(అంతరాయం)

అధ్యక్షా, నేను పొరపాటున కూడా ఎవరి పేర్లు తీసుకురావడం లేదు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ ఆక్ట్ క్రింద, లంచం పుచ్చుకున్నా, లంచం కోసం నిర్ణయం చేసిన అధికారి మాత్రమే కాదు, ఆ లంచం ఫలితం పొందిన వారు They are guilty of corruption.

ఈ కేసులను మనం పునఃపరిశీలించకపోతే పారిశ్రామికవేత్తలు బాగానే అర్థం చేసుకుంటారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలంటే, నా మామూలు నాకు ఇస్తావా అంటారు. వారి పని వారు చేస్తారు. వ్యాపారం చేసేవారు చేస్తారు. పెట్టుబడి పెట్టేవారు పెడతారు. ధర్మం, రాజకీయం, చట్టమని కూర్చోరు. కానీ ప్రభుత్వంలో ఉన్నవారు చట్టసభలో ఉన్నవారు చట్టబద్ధమైన యంత్రాగాన్ని కాపాడేవారు అవినీతి ఎక్కడ ఉన్నా అధికార దుర్వినియోగం ఎక్కడ ఉన్నా నిర్ద్వంద్వంగా దానిని ఖండించడమే కాదు, శిక్షించాలి. జరిగిన తప్పును సవరించాలి. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి.

కాకినాడ దగ్గర ఉప్పాడ, కొత్తపల్లి మధ్యన నేను ఆ జిల్లా కలెక్టర్‌గా పని చేసాను. 25 సంవత్సరాల క్రిందట కలెక్టర్‌గా ఉన్నాను.

గౌరవ సభ్యులు వంగా గీత గారికి బాగా తెలుసు. మూడు సంవత్సరాల క్రిందట నా దృష్టికి ఒక విషయం వచ్చింది. వారంతా అక్కడ ఓఎన్‌జిసి పేరు చెప్పారు. అక్రమాలు ఎన్ని రకాలుగా జరిగాయో చెబుతున్నాను. ప్రతీ దానిలో జరిగిందని అనడం లేదు. కానీ ఖచ్చితంగా కొన్నింటిలో జరిగాయి. పూర్తి సాక్ష్యాలు ఉన్నాయి. There is no conjecture. There is an absolute evidence.

పాపం అక్కడ అమాయకులు ఓఎన్‌జిసితో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నదని అక్కడి ప్రజలు అనుకుంటున్నారు. వాస్తవానికి ప్రైవేట్ వ్యక్తితో ఎంఓయు., కుదుర్చుకోవడం జరిగింది. రైతులు అది తెలియక ఓఎన్‌జిసివారితో ఒప్పందం ఉందని చెప్పారు. నాకు ఒకసారి ఎంఓయు కాపీని చూపించమని చెప్పాను. అయితే అందులో ఒక వ్యక్తి పేరు ఉంది. పేరు ప్రస్తావించానని మాట ఇచ్చాను కాబట్టి ప్రస్తావించను.

(అంతరాయం)

సభలో ఒక పేరు ప్రస్తావించాలంటే ముందుగా నోటీస్ ఇవ్వాలి. నేను ఓట్టు పెట్టుకున్నాను. నా నోటితో చెప్పి తప్పు చేయనని అనుకున్నాను. కంపెనీ పేరు మాత్రమే చెబుతాను. కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్. నేను స్వయంగా చూసాను. ఏ సభా సంఘాన్ని అయినా పర్సనల్‌గా వెళ్లి విచారించి రమ్మని చెప్పండి. అక్కడి జిల్లా అధికారులు ఈ భూములు కంపెనీకి ఇవ్వకపోతే బలవంతంగా మేము సేకరిస్తామని చెప్పి రూ॥2.00 లక్షలు, రూ॥3.00 ఇస్తామంటున్నా, బలవంతగా రూ॥50,000లకే తీసుకుంటాము. మీ ఖర్మ. నూటికి నూరు పాళ్లు బెదిరించారు. ప్రజలను కాపాడవలసిన వారు ఈ ఖజానా నుండి జీతాలు పొందతున్న ప్రభుత్వ అధికారులు కొంత మంది ప్రైవేట్ వ్యక్తుల ఏజెంట్లుగా ప్రైవేట్ వ్యాపారస్థుల సొంత ప్రయోజనాల కోసం కొమ్ముకాసే ఏజెంట్లుగా, కిరాయి గుండాలుగా ప్రవర్తించారు. వారు నిరుపేదలు, అక్షర జ్ఞానం లేనివారు, ఈ కంపెనీ ఏమిటో, తెలియని వారు.

ప్రభుత్వ భూసేకరణ చట్టం గురించి ఏమీ తెలియని సామాన్య ప్రజలు కన్నీళ్లు కక్కుతూ, గొంతులో దుఃఖాన్ని తెచ్చుకుంటూ భూములు ఇచ్చారు. నేను నా వద్దకు వచ్చిన వారికి ఒకటే చెప్పాను. మీరంతా ఏమీ తెలియకుండా సంతకాలు పెట్టారు. వారు ప్రైవేట్ వ్యక్తులకు అమ్మారు. మీ చేతులతో మీరే ఉరివేసుకున్నారని చెప్పాను. దానికి పరిష్కారం ఇది కాదు. సంతకాలు పెట్టని వారు ఉన్నారో వారిని గట్టిగా పట్టుకోండి. ప్రాణాలు పోయినా భూమిని ఇవ్వవద్దని చెప్పండి అప్పుడు మొత్తం భూమి లేకుండా వారు ఏ పని కూడా మొదలు పెట్టలేరని చెప్పి పంపించాను. అందరికి న్యాయం జరిగితేనే మేము ఇస్తామని చెప్పమని అన్నాను. అయితే, ఈ అధికార యంత్రాంగం, రాజకీయ తంత్రాలు, ధన బలం, కండ బలం ముందు సామాన్య రైతులు నిలబడే శక్తి లేదు. నేను వారికి మీ ప్రాణాలకు నేను భరోసా ఉంటానని చెప్పాను. నా ప్రాణాలను అడ్డుగా పెడతానని చెప్పాను.

మంత్రిగారు సంతకాలు లేకుండా – సోదరులు అక్బరుద్దీన్ చెప్పినట్లుగా – మా మోహం మీద కాగితాలు పడవేసారు. సంతకం లేదు. ఏమిటో తెలియదు. చాలా పరిమితమైన 36,000 ఎకరాలకు సంబంధించి మాత్రమే స్టేట్‌మెంట్‌లో ఉంది. దానిలో ఏమీ ఉండదు. కాబట్టి చర్చలేదు. అందులో గొడవ రాదు. నాకు కరెక్ట్ ఎకరాలు తెలియదు. ఈఎస్ఇజడ్ స్టేట్‌మెంట్‌లో ఆ ప్రస్తావన ఉంది. ఇటీవల మన రాష్ట్రంలో ఒక ప్రముఖమైన కంపెనీకి రైతుల దగ్గర రూ॥2 నుండి 3 లక్షల సేకరించిన భూమిని నేను విన్న దాని ప్రకారంగా దాదాపుగా 25 రెట్లు ఎక్కువ రేటుకు అమ్మారు. ప్రభుత్వం పేరు చెప్పి భూమిని సేకరిస్తామని చెప్పి బెదిరించి ప్రజల దగ్గర రూ॥2 నుండి రూ॥3 లక్షలకు భూమిని తీసుకుంటారా? ప్రభుత్వం ఓఎన్‌జిసి పేరుతో ఇన్ని అబద్ధాలు ఆడి ప్రజలను మోసం చేయకూడదు. ఈ సభకు, ప్రజలకు అర్థం కావాలి. ఏ ప్రభుత్వం కూడా, నియంతృత్వ ప్రభుత్వమైనా, రాచరిక ప్రభుత్వమైనా అబద్ధాలు ఆడవు, ఛ,ఛ ఆత్మగౌరవం మాకు ఉందని అనుకుంటారు. దుర్మార్గుల ప్రభుత్వం కూడా అలా చేయదు. పచ్చి అబద్ధాలు చెప్పి ఓఎన్‌జిసి పేరుతో సంతకాలు పెట్టిస్తారా? ఆ తరువాత దాంట్లో 2006–07 ఇంకా వివరాలు కావాలా? తేదీలతో సహా చెప్పమంటారా? అక్కడ ఒక్క రూపాయి కూడా పెట్టుబడి లేకుండా, ఒక్క పరిశ్రమ రాకుండా, ఒక్క మనిషికి కూడా ఉపాధిని కల్పించకుండా, రియల్ ఎస్టేట్‌గా మార్చి, కోట్లాది రూపాయల విలువచేసే కంపెనీకీ ఈ రోజు 20 రెట్ల ఖరీదుకు అమ్ముకొంటారా? ప్రజల ప్రాణాలతో, వారి ఆస్తులతో మీరు ఆడుకోవడం తప్ప, ప్రభుత్వాధికారంతో బినామీ ఆస్తులు సంపాదించడం తప్ప అధికారం అడ్డు పెట్టుకొని వేల కోట్ల రూపాయలు దోచుకోవడం తప్ప పారిశ్రామిక ప్రగతి ఎక్కడ

ఉంది? పారిశ్రామిక ప్రగతి గురించి ఏం మాట్లాడుతున్నారు. పరిశ్రమలు ఆకాశంలో రావు, భూమి మీద వస్తాయని ఈ సభలో పలుమార్లు నేను చెప్పాను. కచ్చితంగా పరిశ్రమల కోసం భూమి ఇవ్వాలి. కొన్ని త్యాగాలైనా చేయాలి. సమాజం మొత్తం త్యాగాలు చేయాలే కానీ, భూములు కోల్పోయినవారు కాదు. కానీ, నేడు జరిగిందేమిటి అధ్యక్షా, హైదరాబాద్‌లో ఎమ్.ఆర్.కావచ్చు, వి.ఐ.పిల.ల వారి సొంత భవనాల కోసం, సామాన్యుల నుండి భూములు తీసుకొన్నారు. భూములు కోల్పోయిన సామాన్యులు ఇప్పటికీ కన్నీరు కారుస్తున్నారు. కారు చౌకగా భూములు తీసుకొని, కోట్లాది రూపాయలుగా మార్చేసుకొని, వి.ఐ.పి.లకు అందిస్తున్నారు. అధ్యక్షా, ఇందూ ప్రాజెక్టులని, బ్రాహ్మణీ అని అన్నారు. హైదరాబాద్‌లో ఒక పెద్ద కంపెనీ పేరుతో 250 ఎకరాలు చూపెట్టడం ఏమిటి? వెంటనే ఎమ్.ఓ.యు మార్చేసి 150 ఎకరాలు ఎస్.ఇ.జడ్ కోసం, వంద ఎకరాలు ప్రైవేటు డెవలప్‌మెంట్ కోసం పెట్టడమేంటి? మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో 150 ఎకరాలుగా చూపించడమేంటి? ఎవరికీ ఈ విషయాలు అర్థం కావు కదా, పోల్చుకోలేరని చెప్పి ఆ విధంగా మీరు ఇస్తున్నారు. ఆ తరువాత వెంటనే దాంట్లో ఇంకొకర్ని తీసుకురావడం ఏమిటి? వారికి చెందినటువంటి ఆస్తులను మలేషియా నుండి డబ్బులు తెచ్చినట్లుగా చూపించి, కారు చౌకగా మహానగరంలో కొట్టేయడమేంటి? ప్రభుత్వ ఆస్తులు ఇక్కడ నుంచి వెళ్లిపోవడమేంటి? ప్రైవేటు ఆస్తులు అక్కడ నుండి ప్రభుత్వంలో ఉన్న ఆ పెద్దల కుటుంబాల్లోని సభ్యుల చేతుల్లోకి మనం ఊహించనంత పెద్ద ఆస్తులు చేరడమేంటి అధ్యక్షా, ఇంకేమైనా సాక్ష్యాలు, ఆధారాలు కావాలా? ప్రజాస్వామ్యమంటే ఇదేనా? ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వంలో ఉన్న పెద్దల పరం కావడమా? ఎన్నో సందర్భాల్లో మా కమ్యూనిస్ట్ సోదరులు ప్రభుత్వ రంగం కావాలని అంటుంటే, నేను అనే వాడిని, 'అయ్యా ప్రభుత్వ రంగం అంటే It is a private sector ప్రభుత్వంలో ఉన్న వాళ్ల ప్రైవేటు రంగమయ్యా అది. అది ప్రభుత్వ రంగం కాదు రంగారెడ్డిగారు అంటుండేవాడిని. నా మాటలను అక్షర సత్యం చేశారు. ప్రభుత్వ ఆస్తులు కూడా ప్రభుత్వంలో ఉన్న పెద్దల ప్రైవేటు ఆస్తులుగా మారుపోతాయని చెప్పి, తిరుగులేనటువంటి సాక్ష్యాలతో నిసిగ్గుగా చేశారు. ఈ పరిస్థితుల్లో నేను సాక్ష్యాలు చాలా చూపించాననే అనుకొంటున్నాను. మీరు నాకు సమయం ఇస్తే ఇంకా సాక్ష్యాలు చెపుతాను. విశాఖపట్టణం దగ్గర్లో 'బ్రాండిక్స్' కంపెనీకి వెయ్యి ఎకరాలు ఇచ్చారు. అక్కడ మార్కెట్ రేటు ఎంత? ఏ రేటుకి మీరు ఇచ్చారు? ఒక్క రూపాయికి ఇచ్చారు. ఏ ప్రమాణాలతో మీరు ఇచ్చారు. శాసనసభ్యులకు అన్ని సబ్సిడీలు ఇస్తున్నా ఇక్కడి క్యాంటీన్‌లో టీ ఐదు రూపాయలకు లభిస్తున్నది.

డా॥జయప్రకాష్ నారాయణ్ : అలాగే మహేశ్వరం దగ్గర ఫ్యాబ్‌సిటీకి 1074 ఎకరాలు ఏ రేటుకి, ఏ ప్రతిపదికన ఇచ్చారు? కాంపిటీటిన్ బిడ్డింగ్ ఏమైనా జరిగిందా? ప్రపంచ ప్రసిద్ధమైన కంపెనీలు వచ్చి ఇన్ని లక్షల కోట్లు పెట్టుబడి పెడుతున్నాం కాబట్టి మాకు కొంచెం కన్సెషన్ ఇవ్వండి రేపొద్దున తిరిగి ఇస్తామనే మాట వారన్నారా? ఇష్టం వచ్చినట్లు చేశారు. మైనింగ్ విషయానికి వస్తే, ఏ కాంపిటీటివ్ బిడ్డింగ్ లేకుండా,



**ఫ్యాబ్ సిటీ భూములు, హైదరాబాద్**

ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ బేసిస్‌తో ఈ జాతికి చెందాల్సిన సహజ వనరులని పదుల వేల కోట్ల రూపాయల సహజ వనరులను అప్పనంగా, ఆశ్రిత పక్షపాతంతో బంధు ప్రీతితో ఇచ్చేశారు. అంతటితో ఆగలేదు. దాంట్లో టర్నోవర్ ఎంత ఉంటే అందులో మళ్లీ 50 శాతం ఏ పని చేయకుండా స్వెట్ ఈక్విటీ పేరుతో ఏ రకమైన పెట్టుబడి పెట్టకుండా, ఏ రకమైన టెక్నాలజీ లేకుండా, ఏ ప్రయోజనాన్ని సాధించకుండా అధికారంలో ఉన్న పెద్దల కుటుంబ సభ్యులకు ప్రత్యక్షంగా 50 శాతం డబ్బులు ఇచ్చేపని చేశారు. ఇంకా ఋజువులేమి కావాలి? తుపాకీతో కాల్చి పారేసిన తరువాత స్మోకింగ్ గన్ చూపెడుతుంటే, మనిషి శవం కనిపిస్తుంటే, రక్తం కారుతుంటే, గుడ్లు తేలేసిన మనిషి కనిపిస్తుంటే, ఇంకా సాక్ష్యం కావాలని చెపుతుంటే ఏమి చెప్పాలి



బ్రాండిక్స్ ప్రవేశద్వారం, విశాఖజిల్లా

అధ్యక్షా.

డా.జయప్రకాష్ నారాయణ్ : కాంపీటీటివ్ బిడ్డింగ్ ఎందుకు చేయలేదు. ఈ సభలో దానిపై చర్చ జరిగినప్పుడు, ఆనాటి ముఖ్యమంత్రి గారు సరైన మాట అన్నారు. నేను పూర్తిగా దాన్ని సమర్ధిస్తున్నాను. ప్రైవేటు తగాదాల్లో మనకెందుకు చంద్రాబాబు అని అన్నారు. నేను ఒప్పుకొంటున్నాను. కానీ ప్రైవేటు తగాదాల్లో మనకెందుకు గొడవ. కానీ అడగాల్సింది అది కాదు అధ్యక్షా. ఎవరికిచ్చినా ఏరకంగా ఇచ్చారు పెద్దాయనా? ఎట్లా మీరు ఇస్తారు. సహజ వనరులు Un replaceable assets వాటిని కేటాయిస్తున్నప్పుడు మన సొంత జాగీరులాగా, మన తాతగారి నుండి వచ్చిన ఆస్తిలాగా, మన ఇష్టం వచ్చిన వారికి ఇచ్చేసి 50 శాతం మనం సమకూర్చుకోవడమా అధ్యక్షా, There must be competitive bidding ఈ రోజు 2జీ స్పెక్ట్రమ్‌లో జరిగింది అదే. ఈ రాష్ట్రంలో సహజవనరుల విషయానికి వస్తే నేను మళ్లీ మళ్లీ ప్రస్తావన చేశాను. తీరప్రాంతం విషయం ఈ సభలోనే చర్చకు వచ్చింది. ఎన్నో వందల కిలోమీటర్లను మీ ఇష్టం వచ్చినట్లు వ్రాసిపారేశారు. ఎలా, ఏ ప్రాతిపదికను ఇచ్చారు? ఏ కాంపిటీటివ్ బిడ్డింగ్‌పై ఇచ్చారు. ఈ రకంగా గుత్తాధిపత్యం వహించిన కంపెనీ కూడా ఉంది. అధ్యక్షా. ఏరకంగా మీరు ఇచ్చారు.

డా॥జయప్రకాష్ నారాయణ్ : అధ్యక్షా, ఈ రోజు ఈ చర్చలో ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, అవినీతి, అధికార దుర్వినియోగం, సహజ వనరుల పందారం, పోటీలేని గుత్తాధిపత్యం, బలవంతంగా ప్రజల నుండి అబద్దాలు చెప్పో, అధికార దుర్వినియోగం చేసో, భూములను సేకరించే పద్ధతి, లాలూచి పడి ప్రజల వనరులను దోచుకొన్న వైనం. అవసరానికి నిజాయితీగా ఇచ్చినా కూడా, ఎంత అవసరమో కూడా గుర్తించకుండా ఇష్టం వచ్చినట్లు అవసరాన్ని మించి భూములు ఇచ్చిన పద్ధతి ఇవన్నీ స్పష్టంగా తేటతెల్లమయ్యాయి. ఇప్పుడేమి చేయాలి. ఆ డిమాండ్స్‌ని చెప్పి నేను ముగిస్తాను.

వెంటనే స్పష్టమైన ఆధారాలు ఉన్న చోట ఎంత పెద్దవారైనా వాళ్ళకు కేటాయించిన భూములు గానీ, సహజ వనరులు గానీ, వెంటనే రద్దుచేయండి. ఎలా చేస్తామన్న ప్రశ్న అక్కడ నుండి రావచ్చు. అవినీతి ఉందని ఐ.టి.అధికారులు నిర్ధారించిన తరువాత ఇంకా తాత్సారం అక్కరలేదు. A corrupt deal ab initio is void and contract involving corruption and illegality is null and void మన కాంట్రాక్ట్ యాక్ట్ ప్రకారం. It is the bounden duty of the Government to protect the public interest and to uphold the law. ఇప్పటికైనా ఆ చట్టాన్ని మీరు పాటించి తీరాలి. మీకో నాకో తల్లిదండ్రులు సంపాదించి ఇచ్చిన ఒకటి రెండు ఎకరాలు ఉంటే, మన సొంత భూమినే సేకరిస్తున్నారు. ఆ హక్కు ప్రభుత్వానికి ఉంది. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సొంత ఆస్తుల మీద కూడా ఎవరికీ హక్కు లేదు. అది ప్రాథమిక హక్కు కాదని ఆ సవరణ చేశారు. కాబట్టి There is no fundamental property సంపాదించే హక్కు ఉన్నప్పుడు, మనం అప్పనంగా ఇస్తే అవినీతికి పాల్పడితే దానిపై ప్రభుత్వానికి హక్కు లేకపోతే ఎట్లా ! ఇంక ప్రభుత్వం అనేమాటకే అర్థం లేదు. అందుకనే 2G spectrum విషయంలో దాన్ని రద్దు చేయాలని అన్నారు.

జయప్రకాష్ నారాయణ్ : It involves very serious crimes. కాబట్టి వీటిని మీరు వెంటనే సి.బి.ఐ.కి అప్పగించి పూర్తి విచారణ చేయించండి. సి.బి.ఐ.కి కూడా సమయం చాలదు కాబట్టి there must be an authority to investigate into such serious cases. మూడవది ఉభయ పక్షాలూ సభలో ఒకరిని ఒకరు నిందించుకుంటూ వుంటే చాలా కాలం నుంచి మేం వారిని ఒకటే కోరుతున్నాం. అయ్యా, కబుర్లు కాదు అవినీతికి ఎవరు పాల్పడ్డా వారి ఆస్తులు జప్తు చేసి, జైల్లో పెట్టేందుకు వీలుగా ఒక చట్టాన్ని మనం తీసుకువద్దామని. ఇవి ఒట్టి కబుర్లు కాదు. ■

# తెలంగాణ రాష్ట్ర భావన - ఒక పరిశీలన

- కొంగర గంగాధర రావు

ఈ వేళ తెలంగాణలో నూటికి 90 శాతం మంది ప్రజానీకం బలమైన వాంఛ తెలంగాణ రాష్ట్రం. ఈ ఉద్యమాన్ని కెసిఆర్ కళ్ళతోనో లేక తెలంగాణ కాంగ్రెస్ / తెదేపా నాయకుల దృష్టితోనో చూస్తే అది ప్రబలంగా తెలంగాణ ప్రజల్లో వున్న కాంక్షను అవమానించడమే అవుతుంది. మరి ఇంత ప్రబలంగా వున్న ఈ వాంఛ సఫలీకృతం కావడానికి గల అడ్డంకులేమిటి ? తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమయిందని పార్లమెంటు సాక్షిగా ప్రకటించిన జాతీయ ప్రభుత్వం, ఫెడరల్ ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తూ ఇంతవరకు ఒక్క అడుగు ముందుకు వేయకుండా సాగతీయడానికి గల కారణాలేమిటి ?

మనందరం విస్మరించకూడని విషయం మరొకటుంది. ఏ ఉద్యమమయినా ప్రజలంతా పాల్గొనరు. దేశస్వాతంత్ర్య ఉద్యమంలో నిజంగా పాల్గొన్న యోధులు వేలల్లోనే వున్నారు. కాని అది రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని సైతం లొంగ దీసుకొంది. మరి లక్షలాది మంది రోడ్లపైకి వచ్చినా, కోరుకుంటున్నది దేశ సార్వభౌమత్వానికి ఏ రకంగానూ భంగకరంకాని, ఒకప్పుడు ప్రత్యేకంగా వుండి నేడు సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో అస్తిత్వాన్ని కోల్పోయిన తెలంగాణ రాష్ట్రాన్నే అయినా, జాతీయ ప్రభుత్వం ముందడుగు వేసి మరీ వెనుక అడుగులు ఎందుకు వేస్తోంది ? దీనికి కారణ భూతులు ఎవరు ?

దీనికి గల కారణాలను అన్వేషించాలంటే ముందుగా మనం ఉద్యమ మూలాల్లోకి వెళ్ళాలి.

1953 అక్టోబరులో ఆంధ్ర రాష్ట్ర మేర్పడినప్పుడు చెన్న పట్టణాన్ని తమిళులకు కోల్పోయిన ఆంధ్ర ప్రజల్లో, నాయకుల్లో విశాలాంధ్ర ఏర్పడాలన్న కోరిక పురుడు పోసుకొంది. అంతకు రెండు శతాబ్దాల క్రితం విడిపోయిన తెలుగు మాట్లాడే ప్రాంతాలు అప్పటికే ఆంధ్ర మహాసభ తదితర కార్యక్రమాలతో ఇటు హైదరాబాదు రాష్ట్రంలోను, అటు కోస్తాంధ్ర, రాయల సీమల్లోను కలిసిపోతే మరింత ఎదగ గలమని ఆశ పొడసూపింది. 1948లో పోలీస్ యాక్షన్ ద్వారా భారత యూనియన్‌లో విలీనమయిన హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగువారు తదనంతర పరిణామాల్లో రజాకార్లు తదితర విధ్వంసకారుల చేతిలో అనుభవించిన బాధలు విశాలాంధ్ర వైపు అడుగులు పడేలా చేసాయి. అయితే వాటితో పాటే అనుమానాలు ఏర్పడ్డాయి.

వివిధ చారిత్రక కారణాల వల్ల అటు ఆంగ్ల విద్యలో, ఇటు లౌక్యంలో ఎంతో ముందంజలో వున్న కోస్తాంధ్ర ప్రజలు అటు రాయలసీమ ప్రాంత ప్రజల్లో, ఇటు తెలంగాణ ప్రజల్లో నమ్మకాన్ని కలిగించలేకపోయారు. రాయలసీమ వాసులతో శ్రీబాగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుని కలుపుకున్న కోస్తాంధ్ర నాయకత్వం ఇటు తెలంగాణ ప్రాంతాన్ని కలుపుకోవాలని తహతహలాడింది. అందుకే పెద్దమనుషుల ఒప్పందం, ఆరు సూత్రాల పథకం తదితర ఒడంబడికలు సీమాంధ్ర, తెలంగాణ ప్రాంత నాయకుల మధ్య జరిగాయి. ఫజలలీ కమీషన్ (1953) అయిదేళ్ళు ఆగి సీమాంధ్ర, హైదరాబాదు రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికలు జరిగి క్రొత్తగా ఎన్నికయిన ఆ ప్రజా ప్రతినిధులు ఇరు ప్రాంతాల శాసనసభలలోను మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదిస్తే అప్పుడు విశాలాంధ్రను ఏర్పరచాలని అభిప్రాయపడింది. కాని నిజాం ప్రతినిధి మొయిన్ నవాజ్ జంగ్ ఐక్యరాజ్య సమితిలో స్వతంత్ర హైదరాబాదు రాజ్యానికి సంబంధించి ఇచ్చిన అర్జీ తదితర కారణాల వల్ల జాతీయ ప్రభుత్వం హైదరాబాదు రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించి ఐదు జిల్లాలను మహారాష్ట్రలో, మూడు జిల్లాలను కర్ణాటకలో కలిపి మిగిలిన హైదరాబాదు ప్రాంతాన్ని (తెలంగాణా) సీమాంధ్రతో జోడించింది. భాష తెలిసిన ఎవరికయినా ఇది జోడింపు (Accede) మాత్రమేనని కలయిక / విలీనం (Amalgamation) కాదని తెలిసిపోతుంది.

ఈ జోడింపు తెలంగాణ ప్రాంత ప్రజల్లోని అభద్రత భావాన్ని తొలగించకపోగా మరింత పెంచింది. పాలనా వ్యవహారాల్లో ఉపయోగపడేందుకు తెలుగు, ఆంగ్లం ఎక్కువగా తెలిసిన సీమాంధ్ర వారిని ఉన్నతాధికారులుగా హైదరాబాదు తీసుకురావడం, తెలుగు వారయినా నిజాంపాలనలో ఉర్దూ మాధ్యమంలో చదువుకోవడం వల్ల సీమాంధ్రులతో పోటీపడే స్థాయిలో తెలంగాణ ప్రజలు లేకపోవడం ఈ దూరాన్ని పెంచింది. ఒక కాకి పదికాకులను పిలిచినట్లుగా సీమాంధ్ర ఉన్నతాధికారులు సీమాంధ్ర విద్యాధికులకు పెద్దపీటవేసి తివాచి

పరచి ఆహ్వానించడంతో తెలంగాణ ప్రజానీకానికి తమచోటే తాము ద్వితీయ శ్రేణి పౌరులుగా బతకాల్సిరావడం బాధాకరంగా పరిణమించింది. అగ్నికి వాయువు తోడైనట్లుగా సీమాంధ్రుల ఆభిజాత్య అహంకారపు ధోరణి తెలంగాణ ప్రజలకు పుండు మీద కారం చల్లినట్లయింది. ఇక ఉర్దూ కలగలిసిన తెలంగాణ తెలుగు మాండలికాన్ని సీమాంధ్రులు చిన్న చూపు చూడటం విద్వేషాగ్నిని రగిల్చింది. తమదైన భాష, సంస్కృతి తమచోటే తిరస్కృతికి గురికావడం తెలంగాణ ప్రజానీకం తిరగబడేలా చేసింది. దానికి విద్యార్థి నాయకుల త్యాగం, కొద్దిమంది తెలంగాణ రాజకీయ నాయకుల స్వార్థం తోడవడంతో 1969లో ఉవ్వెత్తున ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఉద్యమం ఎగసింది.

అప్పటికింకా ఐక్యరాజ్య సమితిలో నిజాం మంత్రి మొయిన్ నవాజ్ జంగ్ పెట్టిన అర్జీ తేలకపోవడం, జాతీయ సమగ్రత అంశాలు కలగలిసి ఉండటంతో ఇందిరా గాంధీ నేతృత్వంలోని నాటి జాతీయ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రానికి ససేమిరా అంది. ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న వారిని ప్రలోభ పరచి, ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసింది. తెలంగాణ ప్రజానీకానికి తాయిలాలు వేసి ఉద్యమాన్ని చల్లార్చి రాష్ట్రాన్ని సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌గా ఉంచడంలో సఫలీకృతం అయింది.

1971 చివరలో సుప్రీంకోర్టు ముల్కీ హక్కును పునరుద్ధరించడంతో ప్రత్యేక ఆంధ్రను (జై ఆంధ్ర ఉద్యమం) కోరడం సీమాంధ్రుల వంతయ్యింది. 1972లో ఎగసిన ఈ ఉద్యమాన్ని కూడా ఇందిరాగాంధీ నేతృత్వంలోని జాతీయ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచి వేసి 1974లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ద్వారా ముల్కీ నిబంధనను రద్దుచేసి ఆరు సూత్రాల పథకంతో ఇరు ప్రాంతాల వారిని కలసి ఉంచేలా చేసింది.

కాని ఒప్పందం ఏదయినా దాని ఉల్లంఘన జరుగుతూనే వచ్చింది. ఎన్టీఆర్ 1985లో తెచ్చిన 610 జీఓ కూడా ఇప్పటికీ అమలు కాలేదు. 14F నిబంధన పోలీసు తదితర శాఖల్లో తెలంగాణ వాసులకు తీరని అన్యాయాన్ని కలిగించింది.

దశాబ్దాల వెనుక బాటు మెల్లిమెల్లిగా తొలగిపోవడం గత దశాబ్దంలో మొదలయినా తరతరాల అణచి వేత తెలంగాణ ప్రజల్లోని ప్రత్యేక కాంక్షను తొలగించలేకపోయింది. ఒక తరం పోయి మరో తరం వచ్చినా ఆ కాంక్ష నివురుగప్పిన నిప్పులా పెరిగిందే తప్ప తరగలేదు.

అప్పుడప్పుడు అసంతృప్త తెలంగాణ రాజకీయ నాయకులు ఈ కాంక్షను వాడుకోవాలని చూసినా 1969 లో మోసపోయిన తెలంగాణ ప్రజానీకం అంత త్వరగా స్పందించలేదు. కాని 2001లో చంద్రబాబుపై కోపంతో ప్రత్యేక తెలంగాణ సమరాంగణంలో దూకిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉరఫ్ కెసిఆర్ ఈ ఉద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించారు. విద్వేష భావాలు రెచ్చకొడుతూనే ఎక్కడా హింసాత్మక రూపం తలదాల్చకుండా అటు అణచి వేతకు అవకాశమీయకుండా ఇటు ఉద్యమ స్ఫూర్తి చల్లారినప్పుడల్లా తనవైన ఎత్తుగడలతో ఉవ్వెత్తున ఎగసిపడేలా చేస్తూ కెసిఆర్ చేసిన ఉద్యమ ప్రస్థానం తెలంగాణ ప్రజానీకపు ప్రగాఢ కాంక్షను మరింత బలీయం చేసింది. బలమయిన ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్ రెడ్డిని విమాన ప్రమాదంలో కోల్పోవడంతో చంద్రబాబును ఎదుర్కోలేమన్న భయంతో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం కేసీఆర్‌ను ప్రోత్సహించింది. తత్ఫలితమే కేసీఆర్ నిరాహార దీక్ష, 2009 డిసెంబరు 9 అర్ధరాత్రి ప్రకటన. మొయిన్ నవాజ్ జంగ్ అర్జీకి కూడా 1975లో ఐక్యరాజ్య సమితిలో కాలం చెల్లిపోవడంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నామని డిసెంబరు 10, 2009న పార్లమెంటులో సైతం ప్రకటించిన జాతీయ ప్రభుత్వం ఆ తరువాత చంద్రబాబు ఎదురుదాడికి తల్లడిల్లింది. అంతవరకు ప్రత్యేక తెలంగాణకు ఉత్తుత్తి మద్దతు ప్రకటించిన చంద్రబాబు, ఇది తనపై కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ప్రయోగించిన అస్త్రంగా గుర్తించడానికి ఎంతోసేపు పట్టలేదు. సీమాంధ్రలో డిసెంబరు 10, 2009 నుండి ప్రజ్వరిల్లిన సమైక్యాంధ్ర ఉద్యమం ఇటు చంద్రబాబు అప్రకటిత మద్దతుతో, అటు సీమాంధ్ర కాంగ్రెస్ నాయకులకు హైదరాబాదులో వున్న ప్రయోజనాల దృష్ట్యా ఉవ్వెత్తున ఎగియడంతో కాంగ్రెస్ జాతీయ నాయకత్వం (ప్రభుత్వం) వెనక్కి తగ్గి పరిష్కారాలు వెతకడం కోసం శ్రీ కృష్ణ కమిటీని ఏర్పాటు చేసి సంవత్సర కాలాన్ని కొనుక్కుంది.

సంవత్సరం పాటు కాలహరణం చేసిన శ్రీ కృష్ణ కమిటీ మరింత వివాదాస్పదంగా తన నివేదికను సమర్పించింది. ఈ కమిటీ రహస్యంగా 8వ ఛాప్టరును సమర్పించి జస్టిస్ శ్రీకృష్ణ ప్రతిష్టను పాతాళానికి తొక్కింది.

మళ్ళీ ఇప్పుడు తెలంగాణ ఉద్యమం తిరిగి ఊపందుకునే ప్రయత్నంలో వుంది. అయితే సంవత్సరం క్రితం ఉన్న ఆనందోత్సాహాలు, తెలంగాణ వస్తుందన్న విశ్వాసం ఇప్పుడు లేవు. మోయపోయామన్న బాధ, పోరాడాలన్న కసితప్ప ఏం

చేస్తే తెలంగాణ వస్తుందో తెలియని పరిస్థితిలో తెలంగాణ ప్రజానీకం, నాయకత్వం వుంది. దానికి కారణాలేమిటి ? ఉద్యమం అంత ఉధృతంగా సాగినా ఫలితాన్ని సాధించడంలో ఎందుకు విఫలం అవుతోంది. అసలు ప్రత్యేక తెలంగాణ సాధనకు గల అడ్డంకులేమిటో ఒకసారి పరిశీలిద్దాం.

తరచి తరచి చూస్తే ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బలమే దానికి బలహీనతగా పరణమించిందని అర్థమవుతుంది. కేసీఆర్‌పై అధికంగా ఆధారపడటం ఉద్యమగమనానికి ఎంత అవసరమైందో, లక్ష్య సాధనలో అంత అడ్డంకిగా నిల్చింది. కారణాలను విశ్లేషిద్దాం.

1) నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు సీమాంధ్రులకు అభ్యంతరం లేదు. కాని ఉద్యమంలో ఉద్రేకం చల్లారకుండా వుండేందుకు కేసీఆర్, అతన్ని అనుసరిస్తూ ఇతర తెలంగాణ ప్రాంత నాయకులు వాడిన పదజాలం సీమాంధ్రులను గాయ పరచింది. అందుకే తమకు పోయేదేమి లేకున్నా, తమ నాయకుల స్వార్థ ప్రయోజనాలు ఇమిడివున్నా సమైక్యాంధ్ర ఉద్యమాన్ని సామాన్య సీమాంధ్రులు సైతం బలపరిచారు.

2) తెలంగాణలో ప్రబలంగా వున్న తెలుగుదేశంపార్టీని నిర్వీర్యపరుస్తాడనుకున్న కేసీఆర్ తెలంగాణలో తమని కూడా తుడిచి పెడుతున్న విషయాన్ని గమనించిన కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తెలంగాణ ఇచ్చి కేసీఆర్‌ను మరింత బలపరుస్తే ఆ ప్రాంతంలో తమకు నూకలు చెల్లినట్లేనని గ్రహించింది.

3) అటు సీమాంధ్రలో చంద్రబాబును ప్రక్కనపెట్టి ముందుగా వై.యస్.జగన్ అంటే కాంగ్రెస్ జాతీయ నాయకత్వం భయపడుతోంది. అటు జగన్ బలాన్ని అంచనా వేయలేక, ఇటు తెలంగాణ ప్రకటిస్తే ఆ కారణంతో అటు సీమాంధ్రలో జగన్ తమని తుడిచిపెడితే తమగతి రెంటికీ చెడ్డ రేవడి అవుతుందేమోనని కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తల్లడిల్లుతోంది.

4) ఇక ఇటు ఎటూ తెలంగాణ వస్తోంది కాబట్టి, తెలంగాణలో ప్రత్యర్థుల నిర్మూలనకు కేసీఆర్ పూనుకున్నారు. తేదేపాను దాదాపుగా తుడిచిపెట్టిన కేసీఆర్, కాంగ్రెస్‌ను విడిచి పెడతారని కాంగ్రెస్ అధినాయకత్వం భావించడం లేదు. ప్రస్తుతం తెలంగాణాలో కేసీఆర్ ప్రభ, కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తెలంగాణ ఇవ్వాలంటే భయపడే రీతిలో వుంది.

అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇవ్వనట్లేనా ? దీనికెవరిని నిందించాలి ? మితిమీరిన కేసీఆర్ స్వార్థ నాయకత్వమా ? కేసీఆర్‌పై అతిగా ఆధారపడి మిగిలిన రాజకీయ పక్షాలను తెలంగాణలో శూన్య స్థితికి తెచ్చిన రాజకీయ జేఏసి కారణమా ? తెలంగాణ ఏర్పాటు రాజకీయ ప్రక్రియ అని, దీనికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాల్సి అవసరం వున్నదన్న విషయం మరచి, తెలంగాణలో జై తెలంగాణ అనని రాజకీయ పక్షాల అస్థిత్వాన్ని నిర్మూలించాలన్న వ్యూహం తెలంగాణ ఉద్యమమం పట్ల ఆత్మ హత్యాసదృశం అయ్యిందా ? దీనికెవరిని నిందించాలి ?

ఖచ్చితంగా రాజకీయ జేఏసినే రాజకీయ పార్టీలకు, రాజకీయ నాయకులకు స్వార్థం లేనిదే మనుగడలేదు. పైచేయి సాధించడమే, ప్రత్యర్థులను తుదముట్టించడమే రాజకీయ పక్షాల లక్ష్యం. కాని రాజకీయ జేఏసి లక్ష్యం అదికాదు. స్వార్థం దాని గుణం కాదు. కేవలం ఉద్యమ ఉధృతికి కేసీఆర్‌పై ఆధారపడ వలసి వచ్చినా, ఇతర రాజకీయ పక్షాల నిర్మూలనలో కేసీఆర్‌కు రాజకీయ జేఏసి సహకరించడమే ప్రస్తుత దుర్గతికి కారణం., నిరాహార దీక్ష రెండోరోజునే పళ్ళరసం తాగిన కేసీఆర్ దిమ్మతిరిగేలా విద్యార్థి ఉద్యమ నాయకత్వం హెచ్చరికలు పంపి కేసీఆర్‌ని నిరాహార దీక్ష కొనసాగించేలా చేసిన వైనం, రాజకీయ జేఏసి మరచిపోయింది. కేసీఆర్‌పై ఆధారపడుతూనే అతడిని, అతడి రాజకీయ వ్యూహాలను అదుపులో పెట్టవలసిందిపోయి, కేసీఆర్ చెప్పినట్లుగా చేసి ఇతర రాజకీయ పక్షాలకు దూరమయ్యింది. అన్ని రాజకీయ పార్టీలకు విశ్వాసం కలిగించి, తెలంగాణ రావడం ఆ పార్టీలకు శరాఘాతం కాదని, అన్ని రాజకీయ పక్షాలకు కొత్తగా ఏర్పడే తెలంగాణ రాష్ట్రంలో కూడా సమాదరణ వుంటుందనే భావన కల్పించడం మరచిపోయి, కేసీఆర్ అడుగులకు మడుగులొత్తని రాజకీయ పక్షాల పీచమణచేందుకే తన శక్తి యుక్తులనుపయోగించింది. పర్యవసానమే ఈ దుస్థితి.

ఇకనైనా రాజకీయ తదితర జేఏసిలు ప్రాప్త కాలజ్ఞతతో అన్ని రాజకీయ పక్షాలతోనూ చర్చించి వాటి విశ్వాసాన్ని చూరగొనాలి. రాజకీయ పక్షాలు సహకరించకుండా, వాటి పీచమణచడం ద్వారా తెలంగాణ సాధించడం అసాధ్యం. అలాకాకుండా అన్ని రాజకీయ పక్షాలను సమాదరిస్తూ, వాటికి విశ్వాసాన్ని కలిగించగలిగితే రాజకీయ ప్రక్రియలో అన్ని రాజకీయ పక్షాలను పాల్గొనేలా చేయగలిగితే ఉద్యమంలో ఉధృతి రేకెత్తించేందుకు సీమాంధ్ర ప్రాంతీయులపై ద్వేషాన్ని వెళ్ళగ్రక్కే విధానం పోయినప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

**(తరువాయి 25వ పేజీలో...)**

# 'ఇజాల' కంటే 'నిజాల' నే నమ్మిన జయశంకర్



జయశంకర్ ఒక ప్రజాస్వామికవాది. ప్రజాస్వామికవాది ఎప్పుడు "ఇజాల"కన్నా నిజాలనే ఎక్కువగా ప్రేమిస్తాడు, వాటికే కట్టుబడతాడు. మంచి లక్ష్యసాధకుడు ఎప్పుడు వాహకం గురించి ఆలోచించడు. లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏ వాహకం దొరికితే దాన్ని ఉపయోగిస్తాడు. అంతకంటే మంచి వాహకం దొరికితే వెంటనే లక్ష్యసాధనకు దాన్ని కూడా ఉపయోగిస్తాడు. వాహకం ఏదైనా లక్ష్యం మారదు. వేగంలో తేడా మాత్రమే ఉంటుంది. ప్రయాణంలో తేడా ఉండదు. లక్ష్యం వైపు అలా సాగుతూనే ఉంటుంది. జయశంకర్ జీవితం అందుకు ఉదాహరణ. ఆయన అనుకున్న లక్ష్యం చేరడానికి అనేక మార్గాలని, వాహకాలనీ మార్చారాయన.

20 సంవత్సరాలకి ఒక తరం అనుకుంటే ఆరు తరాల మనుషుల్ని చూసిన జీవితం జయశంకర్‌ది. విద్యార్థిగా మొదలుకొని చనిపోయేవరకు ఆయన పై మూడు తరాల్ని కింది మూడు తరాల్ని కూడా ఆయన చూసాడు. వాళ్ళతో అనుభవం పంచుకున్నాడు, అనుబంధాన్ని పెంచుకున్నాడు. విభేదించే అంశాలను పక్కన పెట్టాడు. ఉద్యమ సాధనలో "పాదరసం" లాగా వారితో కలసి పనిచేశాడు.

హైదరాబాద్ రాష్ట్రంలో "ముల్కీ" నిబంధనలు అమలు మొదలుకొని, ఫజల్‌అలీ కమిషన్ ముందు వినతి పత్రం ఇవ్వడం. 1969లో తెలంగాణ అంశాన్ని ఇందిరాగాంధీ దృష్టికి తీసుకువెళ్ళారు. 1975లో ఎమర్జెన్సీ దుష్టపాలనను ఎదిరించి పోరాడడం దగ్గర నుండి మరుగున పడిన తెలంగాణ ఉద్యమాన్ని 1990వ దశకంలో ఉధృతం చేయడం వరకు జయశంకర్ అలుపెరగని పోరాటం చేశాడు.

2001లో తన గమ్యం చేరడానికి (టి.ఆర్.ఎస్.) తెలంగాణ రాష్ట్ర సమితి రూపంలో "కారు" దొరికితే దానిని కూడా తన ఉద్యమలక్ష్యం చేరడానికి ఒక వాహకంగా మాత్రమే జయశంకర్ ఉపయోగించాడు. ఆ తర్వాత దేవేందర్ గౌడ్ పార్టీ పెట్టినా, గద్దర్ కొత్త ఉద్యమ సంఘాన్ని స్థాపించినా, అన్నిటిని తనదైన శైలిలో ఇముడ్చుకొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుడెప్పుడు మురికిని తొలగించాల్సి వస్తే ఆ మురికిలో దిగడు, దిగినా ఆ మురికిని తొలగించడానికే ప్రయత్నిస్తాడు తప్ప దానిని అంటించుకోడు. ఒకవేళ అంటించుకున్నా సబ్బుకు మురికి అంటదు కదా అలాగే జయశంకర్ కూడా ఎవరితో కలిసి పనిచేసినా వారిలో ఉద్యమ స్ఫూర్తి నింపడానికే ప్రయత్నించాడు తప్ప వారి మురికిని తాను అంటించు కోలేదు.

ఒక ప్రజాస్వామిక ఆకాంక్షను రాజ్యాంగ పరిధిలో పరిష్కారించకపోతే ఉద్యమాలే వస్తాయనడానికి ఆయన ఒక ఉదాహరణగా నిలిచారు.

ఆయన మరణానికి మనం ప్రగాఢ సానుభూతిని ప్రకటించడమే కాదు నమ్మిన లక్ష్యాన్ని చేరడానికి ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా ప్రయత్నించాలి. వాదనలో వెలుగు పుట్టాలికానీ వేడి పుట్టకూడదు. మనం నమ్మిన సిద్ధాంతాన్ని సహేతుకమైన వాదన ద్వారా, వాస్తవాల ఆధారంగా ఎదుటివారిని ఒప్పించే ప్రయత్నం చేయాలని మనం నేర్చుకోవాలి. ■

**- బండారు రామ్మోహన్ రావు**

## ప్రొ.జయశంకర్‌కు జేపీ శ్రద్ధాంజలి

ప్రొఫెసర్ జయశంకర్ మృతితో ఆంధ్రప్రదేశ్ ఒక గొప్ప విద్యావేత్తను, అధ్యయనశీలిని, సామాజికవేత్తను, మేధావిని కోల్పోయిందని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ నివాళులర్పించారు.

బలమైన సమాఖ్య వ్యవస్థ కోసం, తెలంగాణలో ప్రజల సాధికారత కోసం పోరాడిన యోధుడు, అంకితభావంతో కృషి చేసిన కార్యకర్త ప్రొ. జయశంకర్ అని జేపీ అన్నారు. తాను నమ్మిన లక్ష్యాల కోసం ఆయన చురుగ్గా, దృఢసంకల్పంతో జీవితకాలం పనిచేశారన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబానికి జయప్రకాష్ నారాయణ్ మంగళవారం ఒక ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

**యూత్ ఫోరం**

నిర్వహణ

**కార్తీక్ చంద్ర**

# కిరణం బ్రాండ్ ఉపాధి

యువతకి ఉపాధి కల్పన కోసం రాష్ట్రంలో మరొక పథకం రాబోతున్నది. 'యువకిరణాలు' పేరుతో కొత్త పథకానికి సీఎం కిరణ్‌కుమార్ ఆమోదం తెలిపారు. దీని రూపకల్పన కోసం అధికారులకు ఆగస్టు వరకు సమయం కూడా ఇచ్చారు. కాని వచ్చిన వార్తలను బట్టి, ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనలను బట్టి స్పష్టమవుతున్నది ఏమిటంటే..... ఇది నిజంగా సరికొత్త పథకమేమి కాదు. ఇప్పటికే నడుస్తున్న రాజీవ్ ఉద్యోగశ్రీ, Employment Generation & Marketing Mission(EGMM) ఇంకా Mission for Elimination of Poverty in Municipal Areas (MEPMA) ని 'యువ కిరణాలు' పేరుతో ఒకే గొడుగు కిందికి తీసుకొని రాబోతున్నారు. రెండేళ్ళలో, గ్రామానికి కనీసం, 10 మంది చొప్పున రాష్ట్రంలో 10 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం కోసం రాజీవ్ ఉద్యోగశ్రీ పథకాన్ని రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గతంలో ఆవిష్కరించింది. ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో, బి.పి.ఎల్. వర్గాలలో కుటుంబానికి ఒకరికి చొప్పున, 15 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామంటూ 'యువకిరణాలు' పథకానికి తెరతీసింది. ఈ సరికొత్త పథకం రూపకల్పన స్టేజీలోనే ఉంది. కాని ప్రభుత్వ ప్రచారం మాత్రం ఊపందుకుంది. యువత సంగతి అటుంచితే, సీఎం కిరణ్ రాజకీయంగా పటిష్టం కావడమే ఈ సరికొత్త పథక ప్రయోగం ప్రధాన ఉద్దేశమని అర్థం అవుతుంది.




## 'కిరణం బ్రాండ్' పథకం

యువకిరణాలు పథకానికి ఈ పరిస్థితిలో, ఇంత హడావిడిగా తెర తీయడాన్ని రాష్ట్రంలోని వర్తమాన రాజకీయ పరిణామ క్రమంలోని భాగంగానే మనం విశ్లేషించుకోవాలి. సీఎం కిరణ్ చాలా వైపుల నుండి పెను రాజకీయ సవాళ్ళను ఎదుర్కొంటున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుడిగా వచ్చిన ఎదిగిన జగన్ ఒక పెద్ద ఛాలెంజ్. సీఎం తన స్థితిని బలపర్చుకోవాలంటే దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నీడ నుండి బయటకు రావాలి. జగన్ పొలిటికల్ గ్లామర్‌కు అడ్డుకట్ట వేయాలి.

రాజీవ్ ఉద్యోగశ్రీ, రాజీవ్ యువశక్తి..... యువత కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాలపై రాజశేఖర్ రెడ్డి మార్క్ ఉంది. వీటిని రాష్ట్ర ప్రభుత్వ పథకాల కన్నా వైయస్ఆర్ పథకాలు గానే ఇప్పటికీ ఎక్కువ మంది చూస్తున్నారు. అలాంటప్పుడు వీటిని ఉన్న పద్ధతిలోనే కొనసాగిస్తే ప్రధాన రాజకీయ లబ్ధిదారుడు వైయస్ఆర్ వారసుడు జగన్ అవుతాడు తప్ప సీఎం కిరణ్ కాలేదు. జగన్‌ని అడ్డుకోవడానికి అన్ని విధాల ప్రయత్నం చేస్తున్న కిరణ్ బృందానికి ఇది ఎట్టి పరిస్థితుల్లో ఆమోదయోగ్యం కాదు. అలాగని ఈ పథకాలని ఆపలేరు. ఆపితే జగన్‌కు, ప్రతిపక్షాలకు మరిన్ని రాజకీయ అస్త్రాలు చేజేతులా ఇచ్చినవారవుతారు.

ఈ పథకాలని అలాగే కొనసాగించలేక, అలాగని ఆపలేక కొట్టుమిట్టాడుతున్న పరిస్థితిలో ఉన్నవాటికే చిన్నపాటి మార్పులు చేసి 'యువకిరణాలు' పేరుతో తనదైన కొత్త బ్రాండ్‌ని తొడిగి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని స్పష్టంమవుతోంది.

## యువత కోసం : -

తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలన్నీ కూడా యువతకు నైపుణ్యాల శిక్షణ, ఉపాధి కల్పన, రుణసౌకర్యం వంటి లక్ష్యాల కోసం గతంలో వివిధ పథకాలను ప్రవేశపెట్టాయి. కాని మారుతున్న మార్కెట్ అవసరానికి అనువైన వృత్తినైపుణ్యాలు

లేక పరపతి సౌకర్యం లేక ఉపాధి అవకాశాలను అందుకోలేని యువత పెరిగారు కాని తగ్గలేదు. మన రాష్ట్రంలో వీరు 15 లక్షలకు పైగా ఉన్నారు. వీరు నిరుద్యోగులగానో, చాలీచాలని సంపాదన ఇచ్చే చిన్న చిన్న పనులు చేసుకుంటునో ఉండిపోవలసి వస్తున్నది. అవకాశాలను అందుకుంటున్న కొద్దిమంది అర్బన్ యూత్ మాత్రం ముందుకు దూసుకెళు తున్నారు. మిగిలిన వారు వెనుకబడిపోయే ఉంటున్నారు.

ఈ పరిస్థితి మారాలంటే యువతకి పనికివచ్చే వృత్తి, సాంకేతిక నైపుణ్యాలని ఇవ్వడాన్ని ప్రభుత్వం తన ప్రధాన కర్తవ్యంగా చేపట్టాలి. వీరికి ప్రభుత్వం లేదా ప్రైవేటు లేదా స్వయం ఉపాధి రంగాలలో ఉపాధిని గ్యారంటీ చెయ్యాలి. యువతకి ఆత్మవిశ్వాసాన్ని పెంచి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా వారిని తీర్చిదిద్దాలి. కష్టపడే శక్తి వున్న ప్రతి యువతకి తన కాళ్ళమీద తను నిలబడే అవకాశాన్ని కల్పించి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించాలి.

- మారుతున్న సమాజం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణని యువతకి ప్రభుత్వమే గ్యారంటీ చేయాలి. ఉచితంగా అందించాలి. నైపుణ్యాల శిక్షణ కాలంలో వారికి స్టైపండ్‌ను గ్యారంటీ చెయ్యాలి.
- సొంత వృత్తి, వ్యాపారాన్ని చేపట్టే యువతకు విధిగా రుణాలను, మౌలిక సదుపాయాలను గ్యారంటీ చెయ్యాలి.
- ఇందుకోసం ఈ నైపుణ్యాల శిక్షణ రూపకల్పనలో అమలులో పరిశ్రమలను, బ్యాంకులను క్రియాశీల భాగస్వాములుగా చేర్చాలి.
- మన రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఐ.టి.ఐ,, ఐ.టి.సి., పాలిటెక్నిక్, షార్ట్‌టర్మ్ స్కిల్ ట్రైనింగ్ వ్యవస్థలో మౌలిక మార్పులు తీసుకురావాలి. ప్రస్తుతమున్న స్కీములు, పథకాలు ప్రోగ్రాంలలోని లోపాలను వెంటనే సరిదిద్దాలి. మన సమాజానికి మార్కెట్‌కి మారుతున్న అవసరాల ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలకు అనుగుణంగా మన వృత్తి, విద్యాకోర్సులు బోధనాపద్ధతిలో మారలేదు. రెండు - మూడేళ్ళు ఈ సంస్థలో కష్టపడి చదివే పేద, గ్రామీణ యువతకు ఉపాధి వెంటనే దొరకడం లేదు. ప్రైవేటుగా షార్ట్‌టర్మ్ కోర్సులు పూర్తి చేసుకున్న యువతకు నైపుణ్యాల టెస్టింగ్ ఇంకా సర్టిఫికేషన్ ప్రక్రియ వెంటనే పూర్తికావటం లేదు. ఈ దుస్థితి పోవాలి.
- ఇప్పుడున్న అస్తవ్యస్త జాబ్‌మేళాల పరంపర స్థానంలో తగిన ఉపాధిని గ్యారంటీ చేసేందుకు పర్మనెంట్ ప్లేస్‌మెంట్ వేదికను ప్రభుత్వమే ఏర్పాటు చెయ్యాలి. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఉద్యోగ అవకాశాలను ఈ వేదిక ద్వారా రాష్ట్ర యువతకి అందించాలి. ఇందుకోసం ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలను ఈ వేదికతో అనుసంధానం చెయ్యాలి. కేవలం పదుల సంఖ్యలో ఉండే ఉద్యోగాల కోసం పదుల వేల మంది తంటాలు పడే దురవస్థను దూరం చెయ్యాలి.
- విద్య, ఆరోగ్యం, వ్యవసాయ విస్తరణ, విద్యుత్‌పంపిణీ, పథకాల అమలు, మౌలిక సేవల కల్పన, అవినీతి వ్యతిరేక వ్యవస్థ, స్థానిక న్యాయవ్యవస్థ, ప్రజాచైతన్య కార్యక్రమాల వంటి రంగాలలో శిక్షణ పొందిన యువత అవసరం చాలా ఉంది. ఇందుకోసం అర్హత ఉన్న యువతకి శిక్షణ ఇప్పించి 1-2 సంవత్సరాల తాత్కాలిక సేవారంగ ఉపాధిని ప్రభుత్వమే ఇప్పించాలి. ఈ సేవారంగ ఉపాధి సర్వీసు కాలంలో యువతకి తగిన పారితోషికం వచ్చే ఏర్పాటు చెయ్యాలి.

పైవన్నీ జరగాలంటే యువతకి ఉపాధి నైపుణ్యాల శిక్షణ అంశాలను సాంప్రదాయ రాజకీయాల చట్రానికి తాత్కాలిక లాభనష్టాల లెక్కలకి దూరంగా మన ప్రభుత్వాలు చేపట్టాలి. లక్షలాది మంది పేద, నిరుద్యోగ యువత భవిష్యత్తును కేవలం జనాకర్షక పథకాలపై నడిచే రాజకీయాలకు తాకట్టు పెట్టకూడదు. ■

**(22వ పేజీ తరువాయి...)**

సుసాధ్యమవుతుంది. అలాకాకుండా ప్రస్తుతం జరుగుతున్నట్లుగా అంతా కేసీఆర్ మయం అనుకుంటే 2014 ఎన్నికల్లో అన్ని తెలంగాణ సీట్లు (పార్లమెంట్, అసెంబ్లీ) కేసీఆర్ గెలుచుకున్నా తెలంగాణ రాదు, అలాగే 2014 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పోయి బీజేపీ వచ్చినా ప్రస్తుత పరిస్థితులే అంటే 'ఆంధ్ర ప్రాంత ఎంపీలపై ఆధారపడటం అప్పుడూ వుంటే' బిజెపి కూడా తెలంగాణ ఇవ్వదు. తెలంగాణ రావాలంటే అన్ని రాజకీయ పక్షాల సహకారం అవసరం. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని నిర్వహిస్తున్న రాజకీయ, విద్యార్థి తదితర జేఏసిలు ఈ విషయాన్ని గ్రహించి తదనుగుణమైన కార్యాచరణను చేపడితే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకం కల సాకారమవుతుంది. ■

# ప్రొటోకాల్

- ఆర్వీయార్

దౌత్యరంగంలో హోదాకి, అధికార స్థానానికి సంబంధించి పాటించే మర్యాదల్ని ప్రొటోకాల్ అంటారు. కొన్ని దేశాల ప్రభుత్వాలు యేర్పాటు చేసుకునే నిర్ణయ పత్రాలని కూడా ప్రొటోకాల్ అని వ్యవహరిస్తూ వుంటారు. హోదా, అధికారం ఉన్నా స్థాయి లేకపోవచ్చు. మాటకు గాంధీ మహాత్ముణ్ణి చూడండి. ఆయనకు ఏ అధికారం, హోదా లేదు. ఓ ప్రెసిడెంట్ కాదు, ఓ ప్రధానమంత్రి కాదు, ఓ పార్లమెంటు సభ్యుడు కాదు. ఆఖరికి పంచాయితీ సర్పంచ్ కూడా కాదు.

అయితేనేం ఆయనకున్న స్థాయియే మంత్రికి వుందట? అధికారరీత్యా సంక్రమించని స్థాయి అది. మరి అధికారంలో ఉన్నంత మాత్రాన హోదా రావచ్చునేమో గాని స్థాయి వస్తుందా? అధికార హోదాకి, గౌరవ పూర్వకంగా పొందే స్థాయికీ యెంతో వార వుంది. అయినా అధికారం కట్టబెట్టే హోదాకే సంఘంలో సామాన్యంగా గుర్తింపు రావడం కద్దు అనుకోండి.

గిరీశంగారు గొప్పవారైతే "ఉద్యోగం రాలేదేమి"? అని బుచ్చమ్మ అడుగుతుంది. "గిరీశం గారి లాంటి గొప్పవాళ్ళు తెల్లవాడి దగ్గర కాదు, దేవుడి దగ్గరైనా నౌఖరి చెయ్యమంటే చెయ్యరు. కలెక్టరేమంటాడో తెలిసిందా? పోలీస్ వెళితే "స్టాండ్" – నిలుచో అంటాడు. గిరీశం వొచ్చారంటే షేక్‌హ్యాండ్ చేసి "కుర్చీమీద కూచోండి అంటాడు" అని వెంకటేశం తన చుట్ట గురువు గొప్పతనాన్ని కీర్తిస్తాడు. అధికార హోదాలేమీ లేకపోయినా అంతటి మర్యాద జరగడం గొప్ప.

సంఘంలో, కుటుంబంలో, జీవితంలో పాటించే మర్యాదలన్నీ లిఖితంకాని ప్రొటోకాల్ కిందే జమ. కుటుంబ పెద్దని గౌరవించడం, పెద్దవాళ్ళు కనిపిస్తే లేచి నుంచోవడం, నమస్కారం చేయడం లాంటివన్నీ సాంఘిక ప్రొటోకాల్‌లో భాగమే. మనకంటే పెద్దవాళ్లకి ఈ మాదిరి మర్యాద చూపించాలన్నది ఎక్కడా రాసిపెట్టి లేదు. ధర్మశాస్త్రాల్లో నడవడిక గురించీ, ప్రవర్తన గురించీ పాటించవలసిన నియమాలు వున్నాయి.

వాటికి మినహాయింపులూ వాటిల్లోనే చెప్పేరు. "ఆతురే నియమో నాస్తి బాలే వృద్ధే తదైవచ సదాచారరతే చైవ"– రోగి, బాలుడు, వృద్ధుడు, సదాచారి – వీళ్లకి నియమాలు అక్కర్లేదు అని సనాతన ధర్మం బోధిస్తున్నట్లు వుంది. యిలాగే గర్భిణి స్త్రీలకి కూడా మినహాయింపులు వున్నాయి. పెద్దవాళ్ళు యెవళ్లన్నా వస్తే యే పిల్లలేనా లేవలేదనుకోండి, అప్పుడు వాళ్ళకి "తాతగారు వస్తే నుంచోవాలనమ్మా కూచోకూడదు తప్పు" అంటూ హితబోధ చేస్తూ వుంటారు. అలా వాళ్లకి మంచి నడక నేర్పుతూ వుండాలి. టీచర్ క్లాసులోకి వెళ్లగానే పిల్లలందరూ నుంచుంటారు. కొందరు కొంటే పిల్లలు నుంచునీ నుంచోనట్టు మెలికలు తిరుగుతారు. కొందరైతే ఆఖరికి బెంచీల్లో కూచుని "నుంచోకపోతే మాత్రం యేం కనిపించి ఛస్తుందిలే" అని ప్రయత్నం కూడా చెయ్యరు. టీచర్ – ఈ పదం ఉభయలింగం, మగ టీచర్ కావచ్చు. ఆడ టీచర్ కావచ్చు – సరసంగా వుంటే పట్టించుకోకపోవచ్చు. కొందరు అదో అవమానంగా భావించి ఆ నుంచోని పిల్లల్ని లేపి ఓ చిన్న సైజు లెక్చరు దంచుతారు. (ఆ రకంగా పీరియడ్‌లో సగం టైమూ గడుస్తుంది. పుస్తకం తెరిచి పాఠం చెప్పే ఇబ్బందీ తప్పుతుంది!)

మన సమాజంలో వర్ణవ్యవస్థ వేళ్లూ, ఊడలూ దించుకుని పాతుకుపోయింది. వర్ణ వ్యవస్థలోని ప్రధాన అంశం సోపానశ్రేణిలో కిందనుంచి పైకి కులాల హోదా ఏర్పాటై వుండడం. సమాజంలో పుట్టుకతోనే కులరీత్యా సంక్రమించే హోదాయింది. వ్యక్తిగా వాళ్ల వాళ్ల ప్రతిభా విశేషాల గొప్పదనం బట్టి మన్ననా, మర్యాదా లభించడం కాదు. కులాన్ని బట్టి ఆ హోదా అందడం. యే కులం తక్కువా అన్నదాన్ని బట్టి అంతస్తుల పరిగణన సాగుతుంది. "కొండుభట్టీయం" నాటకంలో అక్కాభత్తుడికీ, కొండుభట్లకీ ఈ అంతస్తు విషయంలో చర్చ సాగుతుంది. 'పురుషుణ్ణి' అనగా పరమాత్ముడ్నే త్వష్ట అనే కంసాలి చేశాడు" అని కొండుభట్టు వ్యాఖ్యానం చేస్తాడు. "అలా అయితే బ్రాహ్మల కన్న కంసాల్లు యెక్కువే గదా" అంటాడు అక్కాభత్తుడు. "సందేహం యేమిటండీ. అందుచేతనే కంసాల్లు బ్రాహ్మలకి దండం పెట్టరు" అని వివరణ యిస్తాడు కొండుభట్టు. అంటే కులాల అంతస్తుని బట్టి హోదా యిలా 'దండం' పెట్టడంలో వెల్లడవుతుంది. అంతేకాదు మతం కూడా యిలా హోదాని నిర్ణయించేదిలా వుంది. కళాప్రపూర్ణ వేదం వేంకటరాయశాస్త్రి గారు మహా విద్యాంసులు, గొప్ప పండితులు. ఆయన పాండిత్యాన్ని, ధారణా శక్తిని చూసి గద్వాల ఆస్థానంలో వున్న

పండితులు సాష్టాంగంగా నమస్కరించారట. శ్రీమాన్ పుల్లనమ్మి వేంకటచార్యులుగారు, శ్రీనివాసాచార్యులుగారు అన్నారట, “మేము వీర వైష్ణవులము. స్మార్తులకు నమస్కరింపము. తాము సాక్షాత్తు సరస్వతి అవతారముగానున్నారు. కాబట్టి నమస్కరించుచున్నాము.” ఆ రకంగా వాళ్ల వీరవైష్ణవ ప్రొటోకాల్‌ని అతిక్రమించారన్నమాట.

ఇవాళ ప్రభుత్వ కార్యక్రమాలన్నిటిలోనూ ప్రొటోకాల్ నిబంధనలు పాటించాల్సిందే. అసలు ప్రొటోకాల్ హోదాని ఒక ధర్మశాస్త్ర గ్రంథంగా రాసి వుంచేరు. దాని ప్రకారం చూస్తే ప్రధాన మంత్రి రేంకు యే అయిదో స్థానంలోనో వుందనుకుంటాను. ప్రెసిడెంట్, చీఫ్ జస్టిస్, లోక్‌సభ స్పీకరు యిలా నడుస్తుందా క్రమం.

విదేశాంగ విధానంలో ఈ రూల్సు మరీ పట్టుగా వుంటాయి. ప్రెసిడెంట్ స్థాయికి ప్రెసిడెంట్ వెళ్లాలి. “అచటి రాజులు బంటునంపి భార్గవునైన బింకాన బిలిపింతు రంకమునకు” అంటూ పెద్దన గారు “మనుచరిత్ర” లో అరుణాస్పదపుర క్షత్రియుల శూరత్వాన్ని వర్ణిస్తారు. పరశురాముడు యిరవై ఒక్కసార్లు క్షత్రియ హననం చేశాడు. అలాంటి వీరుణ్ణి కూడా “బంటువంపి” యుద్ధానికి పిలుస్తారట. శుద్ధ ప్రొటోకాల్ వయొలేషన్ యిది! వాళ్ల వీరత్వం అది!

అంటే తలబిరుసు వాళ్లమైతే ప్రొటోకాల్‌ని ఉల్లంఘించవచ్చా? అది సంస్కారాన్నిబట్టి వుంటుంది. మన ప్రజా ప్రతినిధులు ఈ మధ్య తమ హోదారీత్యా తమకి దక్కవలసిన ప్రొటోకాల్ మర్యాదలు జరగడం లేదని ఫిర్యాదులు చేస్తున్నారు. తాము చేసే ప్రజా సేవకన్నా ప్రొటోకాల్ కే పెద్ద పీట అన్నమాట. అసెంబ్లీలో అరుపులూ, కొట్లాటలూ ప్రత్యక్ష ప్రసారంలో చూసే ప్రజలు మరి యెలా గౌరవిస్తారు. చెప్పండి. క్లాసులో టీచర్‌గా అసెంబ్లీ, పార్లమెంట్లలో సభ్యుల్ని గదమాయించలేం అని లోక్‌సభ స్పీకరు అన్నారు. తమ ప్రవర్తని బట్టి మన్నన సంపాదించుకోవడం ఉత్తమం కాగితాల మీద ప్రొటోకాల్ నియమాలని అమలు చేయించుకోవడం కంటే. ■

# వామన కవితలు



**బత్తుల వీ.వెం.అప్పారావు**

జంటాకులు తెగుతున్నాయి
విడాకులు పెరుగుతున్నాయి
పెళ్ళిళ్లు యిప్పుడు
చిరుగుటాకులు

ఎవరి పెళ్ళి వాళ్ళకి
విందు అందరికి

ఇల్లు సొంతం
తాకట్టు సొంతం

ఇప్పుడన్నీ తెల్ల బజార్లే
నల్ల డబ్బుంటే
షాపింగ్ మీద షాపింగ్

అన్నదాతలు రాలతారు
ఉన్ననేతలు ఏలతారు

ధనం - ఆయుధం - అధికారం
అరాచకానికి మూడుకళ్ళు

శాసనసభలు ఇప్పుడు
ఊగుడు సభలు (హంగ్)
ఊపినవాళ్ళకి ఊపినంత

పుట్టల్లో పాములుంటాయి
పాలిటిక్స్‌లో స్కాములుంటాయి

పొజిషన్‌లో ఉంటే, సుపక్షం
అపొజిషన్‌లో ఉంటే, అపక్షం

నేరాన్ని అన్ని కోణాల నుంచి
విచారించాలి
కలవారైతే అల్ప కోణం
లేనివారైతే అధిక కోణం

చెల్లింది కాలు కింద చరిత
వస్తుంది చేతుల్లోకి భవిత

స్థిరంలో చరం చరంలో స్థిరం
మానవ ప్రస్థానం కానేకాదుజడం

నిలువుగా పెరిగితే మనిషి
అడ్డంగా పెరిగితే పశువు

దైవం అంటే భయం లేదు
శునకం అంటేనే

నెమలికి నేల చాలు
కోయిలకి కొమ్మచాలు
మనిషికి ఏదీ చాలదు

ఆస్తులు ముందుంటాయి
అప్పులు వెనకుంటాయి

**చిరునామా :**
జి2 మణిమాల ఎస్టేట్,
151 మోతీనగర్, హైదరాబాద్ – 18
ఫోన్ : 23833798, 23833799

# రైతుల దుస్థితికి ప్రభుత్వ విధానాలే కారణం

## వ్యవసాయ రంగ సంక్షోభంపై స్వతంత్ర రైతు సంఘాల సమాఖ్య విశ్లేషణ

ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని వరి ధాన్యం రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. మార్కెట్ (మిల్లర్లు) ఇచ్చే రేటు... కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కన్నా చాలా తక్కువగా ఉంటోంది. సన్నరకం బియ్యం ఎంఎస్‌పి క్వింటాలుకి రూ.1030 ఉంటే, మార్కెట్ ధర చాలాచోట్ల అంతకంటే బాగా తక్కువగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) మిల్లర్ల నుంచి మాత్రమే బియ్యాన్ని సేకరిస్తుంది, ప్రభుత్వం ధాన్యం సేకరణ చేయదు. కాబట్టి ఇక్కడ ఎంఎస్‌పి రక్షణ కూడా రైతులకు లేకుండా పోయింది. అయినా మిల్లర్లు ఎంఎస్‌పికే ధాన్యాన్ని కొన్నారని సివిల్ సప్లయిస్ విభాగం సర్టిఫికెట్లు మాత్రం ఇచ్చేస్తుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సిఐలోని నిల్వలు కాకుండా కేవలం రైతులు, వ్యాపారస్తుల వద్ద 40లక్షల టన్నుల మిగులు బియ్యం నిల్వలు ఉన్నాయి. దాంతోపాటు రబీ బాగా పండటంతో పెద్దఎత్తున మళ్లీ బియ్యం వస్తోంది. రబీలో ఎకరాకి 30 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి ఉండే క్రమంలో 1 కోటి టన్నుల ధాన్యం ఈ సీజన్‌లో దిగుబడి అవుతుందని అంచనా. అంటే 65లక్షల టన్నుల బియ్యం. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్‌లో 1 కోటి నుంచి 1 కోటీ 10లక్షల టన్నుల వరకూ బియ్యం నిల్వలు ఉంటాయి. ఇది కాకుండా రాష్ట్రంలోని ఎఫ్‌సిఐ వద్ద 38లక్షల టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయి. ఎఫ్‌సిఐ లెవీ అవసరాలకు (42లక్షల టన్నులు) పోను రాష్ట్రంలో ఇంకా 60-70లక్షల టన్నుల బియ్యం ప్రైవేటు మార్కెట్లలో అందుబాటులో ఉంటుంది.

ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్) ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏటా సుమారు 40లక్షల టన్నుల బియ్యం సేకరిస్తుంటారు. మార్కెట్‌లోకి విపరీతంగా మిగుల బియ్యం రావటంతోపాటు పి.డి.ఎస్ సేకరణ పెద్దఎత్తున ఉండటంతో బియ్యానికి మార్కెట్ ధర అడుగంటి పోయింది. కూలీ రేట్ల పెరుగుదల వల్ల (ఉపాధి



హామీ చట్టం ఫలితంగా) ఉత్పత్తి ఖర్చు పెరిగినా గత ఏడాదికి పైగా బియ్యం ధరలు మార్కెట్‌లో తగ్గుతూ వస్తున్నాయి.

మార్కెట్ పరిస్థితులపై కర్ణాటక నుంచి సేకరించిన సమాచారం కూడా దాదాపు ఆంధ్రప్రదేశ్‌లోలాగే ఉంది. మిల్లర్లు ఎంఎస్‌పి కంటే తక్కువే ఇస్తున్నారు.

దేశవ్యాప్తంగా కూడా మిగులు ఆహారధాన్యాలు పొంగిపొర్లుతున్నాయి. ప్రస్తుత ఖరీఫ్, రబీ సీజన్లలో బియ్యం, గోధుమల ఉత్పత్తి కలిపి 17.8 కోట్ల టన్నుల మేర ఉంటుంది. ఇతర అవసరాలకు ఉపయోగించే మొక్కజన్నను మినహాయిస్తే ముతక ధాన్యాలు సహా మొత్తం 20కోట్ల టన్నుల ఆహారధాన్యాలు అందుబాటులో ఉంటాయి. మార్కెట్‌లో ఇబ్బడిముబ్బడిగా మిగులు ఉండటంతో బియ్యం, గోధుమల రైతులు తరచుగా ఎంఎస్‌పి కంటే తక్కువగా ధరను పొందుతున్నారు.

ఏప్రిల్ 1, 2011 నాటికి ఎఫ్‌సిఐ వద్ద గోడౌన్లలో 4 కోట్ల 42 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వలు ఉన్నాయి. (2 కోట్ల 88లక్షల టన్నుల బియ్యం, 1 కోటీ 54 లక్షల టన్నుల గోధుమలు). మే నెలనాటికి ఈ నిల్వలు 5 కోట్ల 91లక్షల టన్నులకు పెరిగాయి.

ఏప్రిల్ 1, 2011 నాటికి ఉండాల్సిన ఆహారధాన్యాల నిల్వలు (బఫర్ స్టాక్) 2 కోట్ల 12లక్షల టన్నులు కాగా, అంతకు రెట్టింపు కంటే కూడా ఎక్కువ ఉన్నాయి. రబీ దిగుబడి బంపర్‌గా ఉండటంతో ఈ నిల్వలు ఇంకా పెరిగిపోతాయి. ఆహారధాన్యాల సేకరణ, రవాణా, నిల్వ తదితరాల కింద ఎఫ్‌సిఐకి క్వింటాలుకు రూ.370 ఖర్చవుతోంది. దానికితోడు, నాణ్యతలేని, అరకొర నిల్వ ఏర్పాట్ల వల్ల భారీగా ఆహారధాన్యాలు వృధా పోతున్నాయి.

పి.డి.ఎస్ ద్వారా పెద్దఎత్తున సేకరించటం, ఆహార భద్రతా చట్టం ఈ సంక్షోభానికి ఎంతమాత్రం పరిష్కారం కావు. ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాల్లో పి.డి.ఎస్ ఆహారధాన్యాల్లో 20-30 శాతం 'రీ సైకిల్' అవుతున్నాయని చాలా సాక్ష్యాలు చెబుతున్నాయి. మరికొంత నిల్వలు బహిరంగ మార్కెట్‌లోకి చట్టవిరుద్ధంగా వెళ్తున్నాయి.

రష్యా, పాకిస్తాన్, కొంతమేర చైనాలో పంట దెబ్బతినటం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ఆహారధాన్యాల రేట్లు భారీగా పెరిగాయి. మొక్కజొన్నలో 25-30శాతంను అమెరికా ఇథనాల్ తయారీకి వినియోగిస్తోంది. మన ఆహారధాన్యాలకు విదేశీ మార్కెట్‌ను ఏర్పరుచుకోవటానికి ఇదే సరైన సమయం. డిమాండ్ పెరిగినప్పుడు మాత్రమే ఆహారధాన్యాలకు రైతులు స్థిరమైన, సంతృప్తికరమైన ధర పొందగలుగుతారు.

ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పోగుపడటం దీర్ఘకాలిక సరళిగా కనిపిస్తోంది. ఆహారధాన్యాల తలసరి వినియోగం తగ్గుతుండగా, ఉత్పత్తి మాత్రం పెరిగిపోతోంది. అదేసమయంలో పాలు, గుడ్లు, మాంసం, చేపలు, పండ్లు, కూరగాయల వినియోగం గణనీయంగా పెరుగుతోంది.

ఈ మొత్తం పరిస్థితిని చూస్తే వ్యవసాయానికి సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాణిజ్యాన్ని అమలు చేయాల్సిన అవసరముందని స్పష్టమవుతుంది. వ్యవసాయంలో లైసెన్స్-పర్మిట్-కోటా వ్యవస్థ గ్రామీణ ప్రాంతాల్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. పట్టణ ప్రాంతాలలోని వారి తలసరి ఆదాయంతో పోలిస్తే గ్రామీణ భారతదేశంలోని ప్రజల ఆదాయం అనేక రెట్లు తక్కువ ఉండి, క్రమంగా ఆ అంతరం పెరిగిపోతోంది.

సమీప భవిష్యత్తులో కొరత లేకుండా ఆహార ధాన్యాల నిల్వల్ని వాస్తవిక ధోరణితో, అవసరమైనంత మేర అట్టిపెట్టుకుని, మిగిలిన వ్యవసాయోత్పత్తుల్ని భారతదేశం ఎగుమతి చేసి తీరాల్సిందే.

ఆహారేతర పంటల విషయంలో ఎటువంటి సరిహద్దులూ ఉండకూడదు. ధర ఎక్కువ దొరుకుతుంది అనుకుంటే ఎగుమతి చేసుకునే పూర్తి స్వేచ్ఛ రైతులకు ఉండాలి

దిగుమతుల విషయానికొస్తే, భారతీయ రైతుల్ని పరిరక్షించటానికి కొంతమేర దిగుమతి సుంకం విధించాలి. దిగుమతి సుంకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని అదే పంటను పండిస్తున్న రైతులకు ప్రోత్సాహకాలుగా పంపిణీ చేసి ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడాలి. తద్వారా దేశానికి స్వావలంబన కలిగించాలి.

ఎటువంటి దిగుమతి సుంకం లేకుండా 85లక్షల టన్నుల వంటనూనెను మనం దిగుమతి చేసుకుంటున్నాం. మనం తేలిగ్గా 10-15శాతం దిగుమతి సుంకాన్ని విధించి, ఇక్కడే నూనెగింజల ఉత్పత్తిని పెంచి మనదేశాన్ని ఈ పంటల విషయంలో స్వయంసమృద్ధం చేయవచ్చు.

నిల్వఉండకుండా కుళ్లిపోయే పంటల విషయంలో, రిటైల్ మార్కెట్ వ్యవస్థను కుదించి రైతుకు నేరుగా మార్కెట్ అవకాశం కల్పించాలి. దీంతోపాటు స్టోరేజీ, ఆగ్రో ప్రాసెసింగ్ ఏర్పాట్లు చేస్తే ధరల హెచ్చుతగ్గుల్ని నియంత్రించవచ్చు. ఇది రైతులకు, వినియోగదారులకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది.

90శాతం గ్రామీణ ప్రాంత ప్రజలకు, 50శాతం పట్టణ ప్రజానీకానికి పి.డి.ఎస్ ద్వారా ఆహార భద్రత కల్పించాలన్న తాజా ప్రతిపాదన విధానపరంగా, ఆచరణపరంగా కూడా అసంబద్ధమైనది. విధానపరంగా ఎందుకు సరైనదికాదంటే, ఇది

మార్కెట్‌లను ఇంకా పడగొట్టి, వ్యవసాయ సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుంది. ఆచరణపరంగా ఎందుకు అసంబద్ధమైనదంటే, పి.డి.ఎస్‌లో ఇప్పుడు వ్యవస్థీకృతంగా సాగుతున్న అవినీతి వల్ల. లంచాల సంస్కృతి ప్రబలటం వల్లే సివిల్ సప్లయిస్ విభాగంలో పోస్టింగ్ కోసం పెద్ద మార్కెట్ ఏర్పడింది.

రైతుల్ని, వ్యవసాయరంగాన్ని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయకుండా నిజమైన పేదవారిని ఆదుకునేందుకు మనం మరిన్ని వినూత్న పద్ధతుల్ని అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది.

ఆహారభద్రతా చట్టాన్ని అమలు చేయాలని ప్రతిపాదిస్తుండటం వల్ల వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న వాదన అర్థరహితమని ఈ వాస్తవ గణాంకాలు పరిశీలిస్తే అర్థమవుతుంది... పసిపిల్లలు, మహిళలు, వృద్ధులతో సహా దేశ జనాభా మొత్తానికీ నెలకి తలసరి 9 కిలో ఆహార ధాన్యాల వినియోగంగా లెక్కిస్తే ఏడాదికి మనకి 13కోట్ల టన్నుల బియ్యం లేదా గోధుమలు లేదా చిరుధాన్యాలు అవసరం. (పప్పుదినుసులు, జంతువుల దాణా కోసం ఉపయోగించే మొక్కజొన్న వగైరాలను మినహాయించి) ఆహారధాన్యాల ఉత్పత్తి 20 కోట్ల టన్నులకుపైగా ఉంటుందని అంచనా. కేవలం బియ్యం, గోధుమలు 18 కోట్ల టన్నులు ఉత్పత్తికాగా, కనీసం 5 కోట్ల టన్నుల మిగులు తేలుతోంది. కేంద్రప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ఈ ఆహారభద్రతా చట్టం కింద 46శాతం జనాభాకి కుటుంబానికి నెలకి 35 కిలోల చొప్పున, మరో 26శాతం జనాభాకి కుటుంబానికి నెలకి 20 కిలోల చొప్పున ఆహారధాన్యాల్ని పంపిణీ చేస్తే అవసరమయ్యేది 7 కోట్ల టన్నులు. ఈ ఏడు కోట్ల టన్నుల ఆహారం దేశ ప్రజల ఆహార అవసరాలకి కావలసిన 13 కోట్ల టన్నుల్లో భాగమే. ప్రస్తుతం ఎఫ్.సి.ఐ అధీనంలో ఉన్న గోడౌన్లలో 7కోట్ల టన్నుల మేర బియ్యం, గోధుమలు ఇప్పటికే నిల్వ ఉన్నాయి. ఈ రబీలో మరో 2కోట్ల టన్నుల దాకా అదనంగా సేకరించవచ్చు. అంటే 9 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు నిల్వ ఉండే పరిస్థితి కనిపిస్తోంది. ఇది బహుశా దేశచరిత్రలోనే రికార్డు. కాబట్టి ఏ విధంగా చూసినా 5 నుంచి 7 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు ఈ సంవత్సరంలోనే అవసరానికి మించి మనదేశంలో మిగులు కనిపిస్తోంది. వాటికి విదేశాల్లో మార్కెట్‌ని కల్పించకపోతే ఆ ఆహారధాన్యాలు ఎలుకలు, పందికొక్కుల పాలుకావటం, కుళ్లిపోవటం, మరోవైపు రైతులకి మార్కెట్‌లో ఏమాత్రం రేటు రాకుండా నలిగిపోవటం ఖాయం.

ఈ నేపథ్యంలో, వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించేందుకు స్వల్పకాలిక, మధ్యకాలిక చర్యల్ని వెంటనే, పటిష్టంగా చేపట్టాల్సి ఉంది.

**స్వల్పకాలిక చర్యలు :**

ధాన్యం రైతులకు కనీసం ఎంఎస్‌పి దక్కేలా, క్వింటాలుకు రూ.100 బోనస్ కూడా ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో, ఎఫ్‌సిఐతో కలిసి భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గ్రామీణాభివృద్ధి సెస్సు, వ్యాట్ (విలువ ఆధారిత పన్నులు) ద్వారా బియ్యం సేకరణపై రూ.1500కోట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వసూలు చేస్తోంది. ఈ ఆదాయాల్ని రైతులకు బోనస్ ఇచ్చేందుకు ఉపయోగించవచ్చు. ధాన్యాన్ని నేరుగా సేకరించి, మిల్లు ఆడించిన బియ్యాన్ని లెవీ పథకం కింద ఎఫ్‌సిఐకి సరఫరా చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టేలా ఒప్పించాలి.

ఎఫ్‌సిఐతోపాటు ఎస్‌టిసి, పిఇసి, ఎంఎంటిసి తదితర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా పెద్దఎత్తున, కనీసం 50లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతికి భారత ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలి. అటువంటి ఎగుమతిపై అమ్మకం ధరకు సంబంధించి ఎటువంటి ముందస్తు షరతులూ ఉండకూడదు. ఖర్చులు పోగా కనీస లాభమైనా ఇచ్చే ధర దేశానికి, వ్యవసాయరంగానికి లాభదాయకమవుతుంది.

... వ్యవసాయరంగంలో ఇక ఏమాత్రం ఊగిసలాట కొనసాగినా వినాశకర పరిణామాలు వస్తాయి. ముదురుతున్న వ్యవసాయ సంక్షోభం తీవ్రమైన రాజకీయ, సామాజిక దుష్పరిణామాలకు, కల్లోలానికి దారితీస్తుంది. ■

## అరుదైన మేధావి ఆర్ఎస్ రావుకు నివాళి



ఆలోచనలకు అడుగులు నేర్పిన అరుదైన మేధావి ఆర్.ఎస్. రావు సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా, హక్కుల ఉద్యమాలకు పెద్ద దిక్కుగా వెలుగుదారి చూపిన వ్యాన్‌గార్డు ఆర్.ఎస్.రావు తన విశ్లేషణలు, ఉపన్యాసాలతో విద్యార్థి లోకాన్ని మేల్కొల్పి, పాలకుల ఆర్థిక, అభివృద్ధి నమూనాలను ప్రశ్నించి, ఎదిరించి వాటి డొల్లతనాన్ని బట్టబయలు చేసిన మేధావి ఆర్.ఎస్.రావు. ఆయన మరణంతో ఒక గొప్ప మేధావిని రాష్ట్రం కోల్పోయిందని లోక్‌సత్తా పార్టీ నివాళులర్పించింది.

# సహజ నాయకులుగా ఎదగండి

## విద్యార్థిసత్తా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జేపీ

రాజకీయాల్లోకి రావటానికి డబ్బు అవరోధం కాదని, నిజాయతీ, స్పష్టమైన అవగాహన, ముందుచూపు, ప్రజల్ని ప్రభావితం చేయగల శక్తిగల సహజ నాయకులుగా ఎదిగితే రాజకీయాల్లో ఆశించిన మార్పును సాధించవచ్చని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. లోక్‌సత్తా పార్టీ అనుబంధ 'విద్యార్థిసత్తా' రాష్ట్ర కార్యవర్గ సమావేశానుద్దేశించి ఇక్కడ పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ మాట్లాడుతూ...

ప్రజల్ని ప్రభావితం చేసే సహజ నాయకులుగా ఎదిగి రాజకీయం అర్థాన్ని మార్చాలని, విధిగా ఓటువేసేలా, ఆలోచించి ఓటువేసేలా ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఎదిగే అవకాశాలున్న కొత్త రాజకీయాన్ని సాకారం చేసేందుకు విద్యార్థిసత్తా క్రమపద్ధతిలో పోరాడాలన్నారు.

ఇందుకు కావలసిన శిక్షణను లోక్‌సత్తా పార్టీ అందిస్తుందని, యువత, రైతులు, మహిళలకు అత్యధికంగా ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని లోక్‌సత్తా ఇస్తుందని జయప్రకాష్ నారాయణ్ ప్రకటించారు.

విద్యార్థిసత్తా రాష్ట్ర అధ్యక్షుడు పి. శివాజీరాజు తదితరులు మాట్లాడారు.




### 'వైబిఐ' ఆధ్వర్యంలో విద్యార్థులకు యువ నాయకత్వ శిక్షణ

విద్యార్థులకు అవినీతి, పాలనాసంస్కరణలు, విద్య, యువత - సాధికారత మొదలగు అంశాల మీద వైబిఐ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. హైదరాబాదులో 3 రోజుల శిక్షణ కాగా, బాన్సువాడలో ఒకరోజు శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కటారి శ్రీనివాసరావు, బండారు రామ్మోహన్ రావు, కార్తీక్‌చంద్ర తదితరులు పై అంశాలపై విద్యార్థులకు శిక్షణనిచ్చారు. సమాజంలో మార్పు కోరుకునే యువతకు, నాయకత్వ బాధ్యత తీసుకుందామనుకునే విద్యార్థులకు ఇదే మా పిలుపు. మీరు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలనుకుంటే ఈ నెంబరుకు సంప్రదించగలరు. సెల్ : 97002 81992

### నిజామాబాద్
## మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి

**నాందేవ్‌వాడ :** మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టినప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని, ఇది శోచనీయమని మహిళ సత్తా జిల్లా అధ్యక్షురాలు ఎ.కె.లత అన్నారు.

లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో నగరంలో ఆదర్శనగర్, గౌతంనగర్‌లలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ మహిళా నాయకులు గువ్వల భీరమ్మ, గోపి సాయమ్మ, పర్వతమ్మ, ఆదర్శనగర్ 47 డివిజన్ అధ్యక్షురాలు డి.కృష్ణకుమారి, 44వ డివిజన్ అధ్యక్షురాలు శోభ, కోశాధికారులు రాజశ్రీ, మహిళలు పాల్గొన్నారు.

## అవినీతికి వ్యతిరేకంగా రిలే నిరాహారదీక్ష

**మదనపల్లె టౌన్ :** అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే, బాబా రాందేవ్‌లు చేపట్టిన ఉద్యమాలకు మద్దతుగా స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంల ముందు లోక్‌సత్తా నాయకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రెండురోజుల రిలే నిరాహార దీక్షలను చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అవినీతి విలయతాండవం చేస్తోందని భారతదేశపు ఆస్తి రూ॥73 లక్షల కోట్లు స్విస్‌బ్యాంకులో మూలుగుతోందన్నారు. ఈ నల్లధనాన్ని దేశానికి తెప్పించి అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపీవీ ప్రసాద్, ప్రొఫెసర్ వెంకటరెడ్డి, జేబీవిజయ్‌కుమార్, కె.సూర్యనారాయణ, గణపతి, క్రిష్టప్ప, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లాలో పార్టీ కార్యక్రమాలు



## మున్సి'పోల్'కు సిద్ధంకండి

నాలుగు మున్సిపాలిటీల్లో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ తమ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీల్లో అన్ని స్థానాలకు లోక్‌సత్తా పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో సమావేశానికి పి.వి.రమణ, కె. దయానంద్, ఆర్.సుధాకర్, ఎంఎస్.ఎన్‌రాజు, బొడ్డాన గంగులు, అనంతలక్ష్మి, సుభద్రాదేవి,అప్పలరాజు, టి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## పెంచిన ధరలను నిరసిస్తూ ఒకరోజు ' నిరసన దీక్ష'

కేంద్ర ప్రభుత్వ పెంచిన కిరోసిన్ వంట గ్యాస్, డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలపై పడుతున్న భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని లోక్‌సత్తా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీశెట్టి అప్పారావు, బాబ్జీ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద లోక్‌సత్తా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఒకరోజు నిరహార దీక్ష కార్యక్రమంలో మహిళాసత్తా జిల్లా అధ్యక్షురాలు ఎం. సుభద్రా దేవి, ఆ పార్టీ ప్రతినిధులు కె. దయానంద్, కోట్ల మోహనరావు, తిప్పాన కోటేశ్వరరావు, బొడ్డాన గంగులు, భాస్కర్ పాల్గొన్నారు.




## లోక్‌సత్తా సభ్యత్వ నమోదు ప్రారంభం

**తిరుపతి :** స్థానిక ఇందిర ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వద్ద లోక్‌సత్తా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టింది. పుర ప్రజలు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నగర అధ్యక్షుడు నీలకంఠేశ్వర నాయకులు సుధాకర్‌వర్మ, జయరామ్, మునికృష్ణయ్య, కఠారి కేశవుల శెట్టి, నాగేశ్వరరావు, వై. మునిచంద్ర పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన ముఖ్యం

**సంతపేట :** ఓటరు చైతన్యయాత్రను ఆదివారం పట్టణంలో నిర్వహించారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలందరూ ఎన్నికలలో ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా జిల్లా ఉపాధ్యక్షుడు మాధవన్, రైతు సంఘాల కన్వీనర్ చెంగల్రాయరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జానకిరామరెడ్డి, సుందరరాజు, అమర్‌నాథ్, జయప్రకాష్, విజయగాంధీ, వనిత, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి రామభద్ర తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల్లో సత్తా చాటాలి

**సంతపేట :** పురపాలక ఎన్నికల్లో పార్టీకి బలమున్న స్థానాల్లో బరిలో నిలిచి విజయం సాధించేందుకు అందరూ కృషి చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ బాలాజీ పిలుపునిచ్చారు. పురపాలక ఎన్నికల సందర్భంగా పట్టణంలో పార్టీ అనుసరించవలసిన మార్గదర్శకాల గురించి మంగళవారం పార్టీ నేతలతో కలసి ఆయన చర్చించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జయకుమార్ మాట్లాడుతూ పట్టణంలో పురపాలక వ్యవస్థ అధ్వానంగా ఉందని అన్నారు. సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు మాధవన్, పట్టణ అధ్యక్షుడు జానకి రామిరెడ్డి, మోహన రామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో స్థానిక ఉద్యమాలు

## వార్డుల వారీగా సమస్యల సేకరణ

పట్టణంలోని 34 వార్డులలోని సమస్యలను వార్డుల వారీగా లోక్‌సత్తా పార్టీ నాయకులు సేకరిస్తున్నారు. అందులో భాగంగా తొలుత 21, 11 వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్ధరాత్రి సమయాలలో నీరు రావడంతో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు స్థానిక మహిళలు లోక్‌సత్తా నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం భాను ప్రసాద్ వార్డుల వారీగా ఉన్న సమస్యలను నమోదుచేసుకుని మున్సిపల్ శాఖా మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు మాదాసు భానుప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మురికి పూడి ప్రసాద్, ప్రవీణ్‌కుమార్, మహ్మద్ ఆలీ, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.




## మాస్కులు పంపిణీ చేసిన లోక్‌సత్తా నాయకులు

పట్టణంలోని భాస్కర హాలు సెంటర్ నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వరకు దుర్గంధంతో వున్న మురుగు కాల్వలపై అధికారులు స్పందించకపోవడంతో లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో వినూత్నంగా మాస్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. లోక్‌సత్తా పార్టీ నాయకులు మదాసు భానుప్రసాద్ మాట్లాడుతూ ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ పెంచలయ్యకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందించకపోవడంతో తాము ఈ మాస్కులు నిరసన చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, అశోక్‌కుమార్, షేక్ సిద్దిక్, గోపి, వసంతరావు, సాంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

**చిలకలూరిపేట టౌన్ :** మంచినీటిని సరఫరా చేయాలంటూ మద్దినగర్ శివారు ప్రాంత మహిళలు లోక్‌సత్తా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చీరాలరోడ్డుపై ఖాళీ బిందెలతో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కొంతకాలంగా తమ ప్రాంతానికి నీరు సరఫరా కాకపోవడంతో ఓగేరువాగు నలాల్లో నీరు తెచ్చుకొని తాగాల్సి వస్తుందని మహిళలు ఆవేదన వెలిబుచ్చారు. ఈ విషయమై మున్సిపల్ డీఈ సుధాకర్ రావుతో ఫోన్‌లో సంప్రదించగా ముందుగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందజేస్తామని, ఆ తదుపరి ఆ ప్రాంతానికి వచ్చి పైపులైన్ల లోపాలను పరిశీలించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు అబ్దుల్ జబ్బార్, మురికిపూడి ప్రసాద్, నున్నా అశోక్‌కుమార్, తోటరవి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## మహిళలు రాజకీయాల్లో రాణించాలి

**చిలకలూరిపేట :** మహిళలు రాజకీయాల్లో చురుకుగా రాణించినప్పుడే మహిళా సమస్యలు పరిష్కారమవుతాయని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మారాణి చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాదాసు భాను ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్, మురికిపూడి ప్రసాద్, అరవింద్, సరళా, సునీత, దివ్య, రాణి, కామినేని ఆంజనేయులు, సిద్దిక్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం

## రాందేవ్ అరెస్టుకు నిరసనగా విద్యార్థి సత్తా దీక్ష

బాబా రాందేవ్ అరెస్టును నిరసిస్తూ లోక్‌సత్తా పార్టీ అనుబంధ సంస్థ 'విద్యార్థిసత్తా' ఒక రోజు దీక్షను చేపట్టింది. జీవీఎంసీ సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ దీక్షలో విద్యార్థిసత్తా అధ్యక్షుడు ప్రసాద్, అధికార ప్రతినిధి రామశశిధర్, నరసింహ, రవి, బుచ్చిబాబు, స్నేహ, రమ్య,శర్మ దివ్య, లోక్‌సత్తా నాయకులు సురేష్‌కుమార్, గోవర్ధన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# నరసరావు పేటలో ప్రజా కార్యక్రమాలు



## భూమినే నమ్ముకున్నాం... పట్టాలు ఇప్పించండి

ప్రభుత్వ పోరంబోకు భూమిని 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ 40 కుటుంబాలకు రక్షణ కల్పించి, భూములకు పట్టాలు మంజూరు చేయాలని ఇసప్పాలెం గ్రామానికి చెందిన దళితులు గ్రీవెన్స్ సెల్‌లో తహశీల్దార్ పార్థసారధిని కలసి వినతిపత్రం సమర్పించారు. లోక్‌సత్తా పార్టీ పట్టణ అధ్యక్షుడు ఈదర గోపిచంద్, గౌరవాధ్యక్షుడు చుండూరి సత్యనారాయణ (సిఎస్ఎన్), కార్యదర్శి ప్రసన్న కుమార్, కోశాధికారి పట్టాభిరామారావు, మహిళాసత్తా జిల్లా అధ్యక్షురాలు లలితకుమారిలతోపాటు ఇసప్పాలెం దళితులు చల్లా చిన వెంకయ్య, మోహన్‌రావు, రాఘవులు, దేవరకొండ నాగేంద్రం, భాస్కరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లోక్‌సత్తా కార్యకర్తలకు శిక్షణ

పట్టణంలోని పాతూరు 26వ వార్డు, 15 వార్డుల్లో శనివారం లోక్‌సత్తా కార్యకర్తలకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటారి శ్రీనివాసరావు, మహిళాసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మనోరమ, రాష్ట్ర ప్రతినిది ఎద్దు మహేష్, పట్టణ నేతలు సత్యనారాయణ, గోపీచంద్, పాత వెంకటేశ్వర్లు గద్దం వెంకటేశ్వర్లు, చెరుకూరి సుబ్బయ్య, పూజల హనుమంతరావు మహిళా సత్తా జిల్లా అధ్యక్షురాలు కె.లలితకుమారి, పట్టణ కమిటీ అధ్యక్షుడు జి.నిర్మలాబోస్, వార్డు కమిటీ నాయకులు దుర్గ, శాంతిలక్ష్మీ, దేవిక పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నల్లాలో మురికి నీరు సరఫరా - లోక్‌సత్తా నేతల నిరసన ప్రదర్శన

పట్టణంలోని పాతూరు చౌడేశ్వరమ్మ గుడి బజారులోని పలు నివాస గృహాలలోని కుళాయిల్లో కలుషిత నీరు వస్తోందని, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పంపులను సరిచేయడంలేదని లోక్‌సత్తా పట్టణ అధ్యక్షులు ఈదర గోపీచంద్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహిళా సత్తా వార్డు కన్వీనర్ పాత సీతారావమ్మ, లోక్‌సత్తా వార్డు కార్యదర్శి పాత వెంకటేశ్వర్లు, కె.వెంకటరెడ్డి, పట్టణ సీనియర్ నేతలు ఆళ్ళ సుబ్బారెడ్డి, ఈదర గోపీచంద్, రెబ్బా పార్వతి, ఐ.సావిత్రి, సూరెసుజాత, కొండా సామ్రాజ్యం తదితరులు 30 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.



## రైతు సమస్యలపై స్పందించాలని ఎమ్మెల్యేకు వినతి

**చిత్తూరు పట్టణం :** రైతు సమస్యలపై పోరాటంలో సహకారం అందించాలని కోరుతూ లోక్‌సత్తా పార్టీ నాయకులు ఎమ్మెల్యే పీకే బాబును కోరారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు వి. జయకుమార్, స్వతంత్రరైతు సంఘాల వేదిక జిల్లా కన్వీనర్ ఎస్. చెంగలరామరెడ్డి, ఎం.మల్లికార్జున, మాధవన్, కె.జానకిరామరెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయప్రకాష్‌లు పాల్గొన్నారు.



డీజిల్ ధరల తగ్గింపు కోరుతూ ముఖ్యమంత్రిని కలిసిన లోక్‌సత్తా నేతలు



మున్సిపల్ పన్నుల పెంపుపై శ్రీకాకుళంలో రౌండ్‌టేబుల్



డా॥ జేపీతో 'వైబిఐ' వలంటీర్ల బృందం



బాన్సువాడలో 'వైబిఐ' కార్యకర్తలకు నాయకత్వ శిక్షణ



విశాఖపట్నంలో అవినీతికి వ్యతిరేకంగా విద్యార్థిసత్తా ధర్నా



విద్యార్థిసత్తా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జేపీ



రాయదుర్గం మున్సిపాలిటీలో వార్డుస్థాయి శిక్షణ



మంచినీళ్ళ కోసం మహిళల నిరసన - చిలకలూరిపేట

RNI.Reg. No. APTEL/2010/32219

Postal Reg. No. HD/1126/2010-12



కూకట్‌పల్లి నియోజకవర్గంలో
ప్రభుత్వ పాఠశాల పిల్లల చదువును ఆరా తీస్తున్న డా॥ జయప్రకాష్ నారాయణ్

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

## Lok Satta Times

H.No. 5-10-180/A&A1,
Band Lanes, Hill Fort Road,
Hyderabad- 500 004.

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad